ANDHRA JYOTI, VIJAYAWADA Regd. No. B/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74943

ఎడిటర్ · నార్ల వెంకటేశ్వరరావు

పంపుటి 15
సంచిక 57

విజయవాడ, ఆగస్టు 27 1974 మంగళవారం

4 పేజీలు
25 పైసలు

అతిత్వరలో ప్రారంభం!
మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు
అప్రూవ్డు రిటైల్ క్లాత్ షోరూమ్
[ఎయిర్ కండిషన్]
భీమవరం టౌన్
ప్రా॥ గొల్లు వెంకన్న అండ్ కో

హోటల్ పంజాబ్
(బార్ అండ్ రెస్టారెంట్)
ప్రత్యేకమైన వెజిటేరియన్ ఆహారం మాత్రమే కాకుండా మీకు కావలసిన అన్నిరకాల లిక్కర్స్ మరియు బీరు కూడా అమ్మబడును
ఒక్కసారి దయచేయండి
సంపూర్ణ సంతృప్తితో మా హోటలు నుంచి వెళతారు
పవర్ గ్రిడ్ టాకీస్‌వద్ద గోపాలరెడ్డిరోడ్—విజయవాడ-2
ఫోన్ 61314

చక్కెర పరిశ్రమ జాతీయకరణపై భార్గవా సంఘంలో భిన్నాభిప్రాయాలు

నివేదిక పార్లమెంటుకు సమర్పణ: పరిశీలనకు మరి కొంత వ్యవధి అవసరమని ప్రభుత్వం ప్రకటన

అయిదవ రాష్ట్రపతిగా శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ చేత న్యూఢిల్లీలో ప్రమాణస్వీకారం చేయిస్తున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఏ. ఎన్. రాయ్

న్యూఢిల్లీ, ఆగస్టు 26— చక్కెర పరిశ్రమ జాతీయకరణ విషయం పరిశీలించి, తగు నిర్ణయం చేసేందుకు మరి కొంత వ్యవధి అవసరమని ప్రభుత్వం నేడు పార్లమెంటుకు తెలియజేసింది.

చక్కెర కమిషన్ నివేదికకోసం ఎదురు చూస్తున్న పార్లమెంటు ఉభయ సభలకు ఒక ప్రకటన సమర్పిస్తూ, వెబ్బులుపడిన ఆవశ్యకత దృష్ట్యాను, దీనిలో ఇమిడివున్న పరిపాలనా సంబంధ దృష్ట్యాను, నివేదికను వివరంగా పరిశీలించేందుకు ప్రభుత్వానికి కొంత వ్యవధి అవసరమని ప్రభుత్వం పేర్కొన్నది.

వంతవారా పరిశ్రమ జాతీయకరణ విషయమై విచారణ సంఘాలలో రెండు అభిప్రాయాలు వున్నాయి. చెరకు, మరి లు గుడు పరిశ్రమలు అన్ని రంగాలకు చెందినవిగా ఎనిమిదేసి మిల్లులను జాతీయం చేయాలని సూచించగా, మిగతా అయిదు గుడు పరిశ్రమలు ప్రజుపేటు రంగంలోని మొత్తం చక్కెర ఫ్యాక్టరీలను జాతీయం చేయాలని సిఫారసు చేశారు.

మొదటివర్గం మొత్తం 24 యూనిట్లను ఎరిగా పరిచేయని మిల్లులుగా పేర్కొని, వాటి ప్రాదేశికానికి 7.37 కోట్ల అవసరమని ఆ కమిషనేటి వీటిని అధునీకరించేందుకు మరో 18.40 కోట్లు అవసరమవుతాయి.

రెండవ వర్గం, ప్రయివేటు రంగంలోని మొత్తం చక్కెర ఫ్యాక్టరీలను స్వాధీనం చేసుకోవడానికి 74.17 కోటు అవసరమని అంచనావేసింది. అధునీకరణ కార్యక్రమానికి మరొక 65.87 కోట్లు అవసరమని ఈ వర్గం పేర్కొన్నది.

అంతేకాక, చక్కెర పరిశ్రమకు మొత్తంమీద 45 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించడానికిగాను, మామూలు వ్యాంకులు అభివృద్ధికి ధనం 170 కోట్లకాక, అదనంగా 30 కోట్లు వర్కింగ్ కేపిటల్ అవసరమవుతుందని చక్కెర కమిషన్ అంతకన్నా పేర్కొంది.

జాతీయం అంటూ జరిగితే, ఏ ఫ్యాక్టరీని ఫ్యాక్టరీని పర్యవేక్షణ అయా రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టాలని రాష్ట్రాలు కోరుతున్నట్లు సంఘం పేర్కొన్నది. చక్కెర ఫ్యాక్టరీల పర్యవేక్షణకు అవిభక్త రాష్ట్రాయి ఉద్యోగులను అప్పగించడంవల్ల రాష్ట్రాలు సుముఖంగా లేవు.

శ్రీ వి. భార్గవా అధ్యక్షుడుగా వున్న ఈ సంఘాన్ని 1970 సెప్టెంబరులో నియమించారు. ఈ సంఘం సమర్పించిన నివేదికను వ్యవసాయ మంత్రి శ్రీ వి. మణ్ హ్మణ్యం నేడు పార్లమెంటుకు సమర్పించారు.

పరిగా పనిచేయని మిల్లులను మాత్రమే జాతీయం చేయాలని సూచించినవారు: శ్రీ వి. భార్గవ (అధ్యక్షులు), డాక్టర్ వి. ఎస్. వ్యాస్, శ్రీ ఎన్. ఎస్. పర్వేకర్, శ్రీ అన్నదురై, శ్రీ ఎ. సి. బోస్.

దాదాపు వ్యయం ఒకటయ్యే ప్రతిపతి వుండే కేంద్ర చక్కెర అథారిటీని ఎన్నాటు చేయాలని వీరు సూచించారు. ఇందువల్ల సంబంధిత రంగాలపై అదుపు ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు.

లోకం తీరు

వుండను వుండను మన ఆఫీసు మరీ ఘోరంగా తయారవుతోంది గురూ! ఓ పగ రెట్టు చొక్కా కొనుద్దామంటే దొరకటం లేదు అందరూ మానేశారట

చిన్న రేవుల అభివృద్ధి

అయిదవ ప్రణాళికలో కొత్త పథకాలను చేపట్టబోమని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 26— అయిదవ ప్రణాళిక కాలంలో కొంగా చిన్న రేవుల అభివృద్ధి పథకాలను చేపట్టడం వనరుల కొరత కారణంగా ప్రభుత్వం ఈ రంగం గే కొన్నది అయితే ప్రస్తుతం అమలులో వున్న పథకాలలో మిగిలిపోయిన పనులకు నిధులను సమకూర్చుతారు

శ్రీ చంద్రజిత్ యాదవ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఉపమంత్రి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహ్మద్ నేడు లోకసభలో ఈ సమాచారం తెలియజేశారు చిన్న రేవుల అభివృద్ధి ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతని అయన అన్నారు.

చిన్న రేవుల పథకాలలో మిగిలిపోయిన పనులను పూర్తి చేయడానికి ఐదవ ప్రణాళికలో 23 కోటి రూపాయలు కేటాయించారని ఉపమంత్రి తెలిపారు

ఈ ప్రాజెక్టులో ప్రతి రాష్ట్రానికి ఒక జాబితా కేంద్ర పథకం కింద తీసుకొన్నారు. రాష్ట్రాలు వ్యయనిరసిగా సొమ్ము ఖర్చుపెట్టి చిన్న రేవుల అభివృద్ధికి చేపట్టిన పథకం ప్రతి దృష్ట్యా ఈ సంవత్సరా కాలికి 110 లక్షలరూ యలు విడుదల చేసినట్లని కేంద్రం తెలియజేసింది.

కాకినాడ రేవు అభివృద్ధి

పెద్ద రేవులతో రద్దీని తగ్గించడానికి సముద్ర ఉత్పత్తుల ఎగుమతికి దోహదకరంగా వుండడానికి చిన్న రేవుల అభివృద్ధి రాష్ట్రాలకు అప్పగించాలనే నిర్ణయాన్ని పునరాలోచిస్తారా అని శ్రీ వెంకటసుబ్బయ్య ప్రశ్నించారు.

ఈ మాటన్న బాగానే వుంటవి. అయితే వనరుల కొరతవలన కొంత పథకాలను చేపట్టకూడదని శ్రీ ముఖర్జీ అన్నారు.

ఆంధ్రలో కాకినాడ రేవు ప్రాధాన్యం గురించి శ్రీ వెంకటరావు వివరించారు. ఈ రేవులో పాలీనా 25 కోట్ల రూపాయల విలువగల వస్తువుల ఎగుమతి. దిగుమతి జరుగుతున్నదని అన్నారు.

ఈ రేవు అభివృద్ధికి, కర్నాటకలోని కార్వార్ రేవు అభివృద్ధికి సహాయం లభించగలదా అని అయన ప్రశ్నించారు.

ఒక పరిమితి వరకు ఆధునీకరించిన చిన్న రేవులపై అదనపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని శ్రీ ముఖర్జీ అన్నారు

నడికుడి - బీబీనగర్ రైలుమార్గం నిర్మాణం ఈ ఏడాదినుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 26— అత్యవసర వస్తువులను త్వరగా చేరవేయడం కోసం నడికుడి-బీబీనగర్ రైలుమార్గం నిర్మాణం ఈ ఏడాదినుంచి ప్రారంభమవుతుందని శ్రీ మిశ్రా నేడు లోకసభలో చెప్పారు.

12 కొత్త రైలుమార్గాల సర్వే చేపట్టాలని తలపెట్టామని, అయితే, వీటి నిర్మాణం వనరులు లభ్యమయ్యే వరిగిత్తి ఆధారపడి వుంటుందని రైల్వేమంత్రి వివరించారు.

కేరళ గవర్నరు శ్రీ ఎన్. ఎన్. వాంచూ ఆగస్టు 22వ తేదీన మాట్లాడుతూ కర్నూలు కర్నాటకి దుర్వినియోగపరచరాదని రాజకీయపక్షాలు ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని మాటిచ్చినట్లు తిరువేంద్రంలో ఎన్. మిశ్రా నేడు రాజ్యసభలో చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు అయన సమాధానం చెబుతూ, ప్రభుత్వం ఇంతకుముందు అనుసరించిన విధానాలే ఇప్పుడు రైల్వే మార్గాల నిర్మాణాన్ని మార్గదర్శకం చేస్తాయి. అయితే ఇప్పుడు రైల్వేల ఆధునీకరణ ధోరణిలో మార్పు దృష్టా, వెనుకబడిన ప్రాంతాలలో రైల్వే మార్గాలకు ఆర్థిక దృష్టి లేకుండా చేపట్టాలని నిశ్చయించినట్లు అయన వివరించారు.

నడికుడి—బీబీనగర్ రైలుమార్గం నిర్మాణం

అయిదవ ప్రణాళికలో చేర్చే కొత్త రైలు మార్గాలపై ఇంకా తుది నిర్ణయం జరగకపోతే అయితే 100 కోట్లు ఇందుకు కేటాయించాలని అయన చెప్పారు.

నడికుడి-బీబీనగర్ రైలుమార్గం ఈ ఆర్థిక సంవత్సరం నుంచి నిర్మాణం ప్రారంభమవుతుందని శ్రీ మిశ్రా చెప్పారు

12 కొత్త రైలుమార్గాల సర్వే చేపట్టాలని తలపెట్టామని, అయితే, వీటి నిర్మాణం వనరులు లభ్యమయ్యే వరిగిత్తి ఆధారపడి వుంటుందని రైల్వేమంత్రి వివరించారు.

ఉప రాష్ట్రపతి ఎన్నిక నేడే

కాంగ్రెసు అభ్యర్థికి 65 శాతం ఓటు లభించే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 26— భారత ఉపరాష్ట్రపతిపదవికి రేపు ఎన్నిక జరుగుతుంది. ఇటీవల జరిగిన రాష్ట్రపతి ఎన్నికలోవలె పార్టీ అదుపులను అతిక్రమించి గణనీయంగా ఓటింగు జరగకపోతే ఉప రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి.వి. గిరికి కనీసం 65 శాతం ఓట్లు లభించగలవని పరిశీలకులు అంచనా వస్తున్నారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికలో లోక్‌సభ, రాజ్యసభలలో నామినేటెడ్‌వోపాటు సభ్యులందరు ఓటుచేయవచ్చు. ఒక్కొక్క సభ్యునికి ఒక్కొక్క ఓటువుంది.

ఎలెక్టోరల్ కాలేజి మొత్తం బలం 767 వస్తుండగా ఎనిమిది సీట్లు—అయిదు లోకసభ, మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీగా వున్నాయి. మిగిలిన ఓట్లలో కాంగ్రెసుపార్టీ బలం 499 కాగా, ప్రతిపక్షాలకు 268 ఓట్లు వున్నాయి. ఇవి కాకుండా ఇద్దరు స్వతంత్ర సభ్యులు కాంగ్రెసుకు మద్దతు ఇస్తున్నారు.

రాష్ట్రాల సీలింగ్ చట్టాలకు రాజ్యాంగ రక్షణ: 34 వ సవరణకు లోకసభ ఏకగ్రీవంగా ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 26— పన్నెండు రాష్ట్రాలు చేసిన నిరిహేన్ భూముల గరిష్ఠ పరిమితి చట్టాలకు కొంత విధారణ జరుగకుండా రక్షణ కల్పించే రాజ్యాంగం 34 వ సవరణ బిలును లోకసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది

ఈ రాజ్యాంగం సవరణవల్ల చట్టాలను కోర్టులకు అతీతంగావుంచడం కిరాజ్యాంగం తొమ్మిదవ ప్రకరణంలో చేర్చడం సాధ్యమవుతుంది

బిల్లుపై చర్చను వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఏ. సు బ్రహ్మణ్యం ప్రారంభించారు

1972 జూలైలో ముఖ్యమంత్రుల సభ జరిగిన తరువాత కడచిన రెండు సంవత్సరాలలో వివిధ రాష్ట్రాలలో వ్యవసాయ భూములకు గరిష్ఠ పరిమితులను నిర్ణయిస్తూ చట్టాలు చేయడం జరిగినవని ఆ చట్టాల ఎల్లప్పుడు పెక్కు రాష్ట్రాలలో భూకామందులకు గల భూముల తమతాంను లగించడం జరిగిందని అన్నారు

పరిమితులను నిర్ణయించడానికి కుటుంబాన్ని ప్రమాణం (యూనిట్‌గా తీసికోవడం జరిగి దని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు

భూముల వ మితికి ఇన్ను పెక్కు మినహాయి పులను రద్దుచేయడం జరిగిందని మిగులు భూములను ముఖ్యంగా భూములు లేని వ్యవసాయ కూలీలకు పంచే అవకాశం కల్పించడం జరిగిందని అయన పేర్కొన్నారు

ఇండో-అమెరికన్ సంబంధాల అభివృద్ధి

ప్రెసిడెంట్ ఫోర్డ్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 26—అమెరికా ప్రెసిడెంట్ జెరాల్డ్ ఫోర్డ్ పరోక్షంగా పెక్కుమంది ప్రముఖ నాయకులు భారత నూతన రాష్ట్రపతి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహమ్మద్‌కు తమ అభినందనలు తెల్పుతూ వందేశాలు వ పంపారు

ఇండో - అమెరికన్ సంబంధాలలో మరింత పురోభివృద్ధి సాధ్యం కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ ఫోర్డ్ వ్యక్తంచేశారు. భారత రిపబ్లిక్ ప్రెసిడెంట్ వ పీ వ్రికారం చేసిన సందర్భంలో తన తరపున అమెరికన్ ప్రజల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని శ్రీ ఫోర్డ్ తన సందేశంలో పేర్కొన్నారు

రామన్న అయిదేళ్ళు భారతదేశానికి, దాని రాజ్యాధినేతకి శ్రేయోదాయకమే. నిజయనరంపర చేతూర్చగలన్న తన ఆశాభావంలో అమెరికన్ ప్రజలు పాలు పంచుకొంటున్నట్లు అయన తెలియజేశారు.

ఇరాన్ షా మహమ్మద్ రెజాపహ్లావీ తన అభినందనలు అందజేస్తూ ఇరాన్, ఇండియాల మధ్య విరాజిల్లుతున్న మైత్రి సహకారాలు రామన్న పదవీకాలంలో ఉభయజాతులకు పరస్పర ప్రయోజనదాయకంగా మరింత నిటారుగా కొగలవన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు

ఈజిప్టియన్ ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ తన సందేశంలో ఉభయదేశాల ప్రజలమధ్య అంతరాత్మన్న దృఢమైన మైత్రి ఆ తంత్రజ్ఞానాన్కం కగందన్న విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు.

ఇండియాతో మైత్రివల్ల ప్రయోజనాలు

పాకిస్తాన్ గుర్తించగలదని శ్రీ జగజీవన్‌రామ్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 26— ఇండియాతో స్నేహ సంబంధాలు కొనసాగించడంవల్ల గల ప్రయోజనాలను పాకిస్తాన్ గమనించగలదని, ఉద్రిక్తతలకు, తనపంతంలో మిస్థిరకాంతి నాశనకు అవకు జరుగుతున్న చర్యలను సమ్మేళనాల ఎలా టి పనులకు పాల్పడ కూడదు అని భావిస్తున్నట్లు రక్షణ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ నేడు వ్యక్తం చేశారు.

అయన నేడిక్కడ రక్షణ శాఖ పార్లమెంటు సభ్యుల సలహా సంఘం సమావేశంలో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"ఎలాంటి అందోళన కలిగించవలసిన ఇండియాకు లేదు అయితే పరిహద్దులలో పరిణామాలను గమనించవలసి వుంటుంది

"పాకిస్తాన్ తన పరువదరలో మైత్రిగా పాయురదేశాలను ఎట్టిస్థం చేసుకొనడానికి, అదుపికి అయుధాలను సమకూర్చుకొనడానికి ఉపయోగిస్తున్నది.

ఆర్థిక వనరుల పరిధిమేరకు రక్షణ దళాల అవసరాలను నెరవేర్చుతున్నట్లు రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ రక్షణ ఉత్పత్తుల మంత్రి శ్రీ వి.సి. శుక్లా తెలియజేశారు.

కర్నాటక లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఆగస్టు 22 వ తేదీన ఎలిక్ పద్ధతి మంత్రి శ్రీ హెచ్. ఎం. చెన్నబసవన్న మాట్లాడుతూ కాళీహిల్లర్ ప్రాజెక్టు నిర్మాణం అనుకొన్న ప్రకారం కొనసాగుతున్నట్లు తెలియజేశారు

26 లక్షల విలువైన దొంగ వస్తువుల జప్తు

బొంబాయి రేవు అధికారుల చర్య

బొంబాయి ఆగస్టు 26—నిన్న మెరైన్ డ్రైవంటిన్ డివిజన్ అధికారులు రెండుప్రదేశాలపై దాడులు చేసి దాదాపు 26 లక్షల రూపాయల విలువగల దొంగ వస్తువులను స్వాధీనం చేసికొన్నారు

దాదాపు 250 స్మాగ్లర్లు ఆవరిస్ వస్త్రాలు దొంగ రవాణా దారులు ఉపయోగించే రెండు వాకీ-టాకీ సెట్లు పట్టుకున్నారు అయిదు లారీలను స్వాధీనంచేసికొన్నారు.

మొదటి దాడి ఇక్కడికి సమీపాన 50 కిలోమీటరు దూరంలో వున్న పోర్ట్‌బందర్ పై జరిగింది తమ పై కాళ్ళవద్ద కురించిన గుంపును చెదరగొట్టడానికి అధికారులు మూడు కాల్పులు జరిపారు దొంగ రవాణా దారులు మూడు లారీలకి దొంగవస్తువులను ఎగుమతి చేస్తుండగా అధికారులు దారిపై దాడిచేశారు ఈ దాడిలో 140 స్మాగ్లర్లు గా వస్త్రాలు దొరికాయి వాటి విలువ దాదా 13 లక్షల రూపాయలదాకా వున్నట్లు అ తన

మరొకదాడిలో నగరం తూర్పు ప్రాంతంలో వి ముబాయ్ వద్ద విడిచిపెట్టి వెళ్ళిన రెండు ట్రక్కులనుంచి మరి 13 లక్షల రూపాయల విలువగల మార్పుగా స్మాగ్లెడ్ వస్త్రాలను అధికారులమ్మడం స్వాధీన చేసికొన్నది

గిని-బిసావుకు సంపూర్ణ స్వాతంత్ర్యం

లిస్బన్ ఆగస్టు 6— గిని-బిసావుకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వాలని పోర్చుగల్ ను నిర్బంధించటం విశ్వజనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది

ఈ మేరకు నేడు అల్జీర్స్‌లో ఒప్పందం కుదిరినట్లు జరుగుతుందని తెలియవచ్చింది.

వెంకటగిరి పోలీసు స్టేషన్‌పై జనసమూహం దాడి: కాల్పులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— పోలీసు స్టేషన్‌ను చుట్టుముట్టి, పోడాసిపాలు, రాళ్ళు రువ్వినట్లు చెప్పబడుతున్న ఒక గుంపును చెదరగొట్టడానికి నెల్లూరుజిల్లా, వెంకటగిరిలో పోలీసులు కాల్పులు జరపగా, తరుగురికి గాయాలు తగిలాయి.

గుంపులు పోడాసీసాలు, రాళ్ళు రువ్విన పరిణామంగా ఒక సబ్ ఇన్‌స్పెక్టరికు, నలుగురు పోలీసులకు గాయాలు తగిలాయని అధికారులు విడుదలచేసిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

ఒక సినిమాకి సంబంధించి సుబ్రహ్మణ్యం అనే ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టుచేసి తీసుకొన్నప్పుడు కొందరు జనం గుంపులు గుంపులుగా పోలీసు స్టేషన్‌ను చుట్టు ముట్టారని ఆ ప్రకటన ద్వారా తెలుస్తున్నది

జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆ ప్రాంతాన్ని సందర్శించారట. మెజిస్ట్రేటు దర్యాప్తుకు ఉత్తర్వు చేయడం జరిగిందని ఆ ప్రకటన తెలుపుతున్నది.

యువ శాస్త్రవేత్త మృతిపై దర్యాప్తు

మద్రాసు, ఆగస్టు 26— ఇంజనీయరింగ్ యువశాస్త్రవేత్త శ్రీ హెచ్. రవీంద్రన్ మృతి గురించి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

శ్రీ రవీంద్రన్ మృతదేహాన్ని శ్రీ జటి పోమవారంనాడు ఇక్కడి ఐ. ఐ. టి.లోని సైన్స్ బ్లాక్ ఆవరణలో కనుగొన్నారు.

ఈ విషయంలో దురాగతం జరిగినట్లు కాదు భయపడడం లేదని పోలీసు వర్గాలు తెలియజేశాయి. మృతుని ఉదరకోశంలోని కొన్ని పదార్థాలను రసాయన పరీక్షకు పంపారు.

శ్రీ రవీంద్రన్ కేరళకు చెందిన వ్యక్తి. ఆయన డాక్టరేట్ డిగ్రీకోసం ఇక్కడ ఐ ఐ టి లో పరిశోధనలు జరుపుతున్నాడు.

నెల్లూరుజిల్లాలో రెండు చోట్ల బియ్యం దోపిడీ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— నెల్లూరు జిల్లాలో బియ్యం దోపిడికి సంబంధించి నేడు రెండు సంఘటనలు జరిగాయి. మొత్తం రెండు వస్తాల బియ్యాన్ని గుంపులు దోచుకున్నాయి

నెల్లూరుమండలం కత్తూరు మెట్టుకు ఒక లారీని నాయుడు పేటకు చెందిన కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పెట్టి నిలిపివేశారు. పోలీసులు అక్కడికి చేరకుండే లోగానే 30 వస్తాల బియ్యంతో వాడు పరారు అయ్యారు.

కాగజ్ నగర్‌లో లాఠీచార్జి

మరొక వార్త ప్రకారం ఆదిలాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో కమ్యూనిస్టుపార్టీ దొంగ బియ్యాల వెలికితీత ఉద్యమం సందర్భంలో స్థానిక వర్తకులకి చెందిన కొన్నిచోట్ల లారీని పదార్థంతోసహా కొంత చుట్టుముట్టి సమ్మెకు వారిని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేసినట్లు తెలుస్తున్నది.

రాళ్ళు రువ్వడంవల్ల ఇద్దరు వ్యక్తులకు గాయాలు తగిలాయి. ఎనిమిది మందిని అరెస్టుచేయడం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు.



కాశ్మీర్ అసెంబ్లీని రద్దుచేసి కొత్తగా ఎన్నికలు జరపాలని షేక్ అబ్దుల్లా కోరారు.

అణు యుద్ధ ప్రమాదం చేరువౌతున్నదా?

చికాగో, ఆగస్టు 26— అణు యుద్ధంతో ప్రపంచ పర్యవసానమయ్యే "అర్ధరాత్రికి" 12 నిముషాలలో వున్న గడియారం ముళ్ళను మూడు నిముషాల ముందుకు జరపడం ద్వారా అణు వినాశన ప్రమాదం ముంచుకొస్తున్నదనే సందేశాన్ని అణు శాస్త్రవేత్తలు ప్రకటించారు.

అంతర్జాతీయ అణ్వాయుధాల పోటీ ఇప్పుడు మరింతగా అదుపు తప్పిన స్థితికి చేరిందని 15 మంది శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ శాస్త్రవేత్తలు ఒక గడియారాన్ని ఇక 12 నిముషాలలో అర్ధరాత్రి 12.00 గంటలకాలనికిలో రెండు సంవత్సరాలనాడు వుంచారు.

అప్పటికి ఇప్పటికి పరిస్థితిలో వచ్చిన మార్పును సూచించడానికి ఆ ముళ్ళను మరొక మూడు నిముషాల ముందుకు నెట్టారు.

అటమిక్ సైంటిస్ట్ బులెటిన్ పత్రిక ఐడింది.

కర్తలయిన ఈ అణుశాస్త్రవేత్తలు ఈ గడియారాన్ని అణుయుద్ధ ప్రమాదానికి ఒక సంకేతంగా అనుకున్నారు.

కీలక ఆయుధాల పరిమితిపై అమెరికా, రష్యాలు ఒక ఒప్పందానికి రాలేని పరిస్థితి వుండడం, వస్తు మారణాయుధాలకి అణు రియాక్టర్లను ప్రవేశపెట్టడం, ఇండియా అణు పరీక్ష ఈ శాస్త్రవేత్తలు అణు యుద్ధం సమీపిస్తున్నదనే సూచనలకు నిదర్శనంగా భావిస్తున్నారు.

రెండు సంవత్సరాల క్రితం కీలక ఆయుధాల పరిమితి సంప్రతింపులలో ప్రతిష్ఠంభనం జరిగినప్పుడు "అర్ధరాత్రి 12 గంటలకు 12 నిముషాల వెనకకు ఆ గడియారం ముళ్లును" ఈ శాస్త్రవేత్తలు మార్చారు.

దుర్గాపూర్‌లో కార్మిక నాయకుని హత్య

కలకత్తా, ఆగస్టు 26— దుర్గాపూర్‌లో నిన్న ఎ. ఐ. టి. యు. సి. కి చెందిన కార్మిక నాయకుని పోటీ సంఘం వారు హత్యచేశారు.

అలాయ్ సీల్ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి శ్రీ మహాంతో తత్రవర్తి ఐ. ఎన్. టి. యు. సి. కి చెందిన పోటీ సంఘం కార్యకర్తను హత్యచేశారని ఆరోపించబడింది.

గంగా నదికి వరద

వారణాసి, ఆగస్టు 26— గంగానది నేడు ఇక్కడి ప్రమాదస్థాయికి 12 సెంటీమీటర్లు మించి ప్రవహిస్తున్నది.

మీర్జాపూర్ వద్ద 14 సెంటీమీటర్లు. ఇక్కడి ప్రమాదస్థాయికి 86 సెంటీమీటర్లు ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తున్నది.

ఖరీఫ్ పంటలకు ప్రొక్యూర్‌మెంట్ ధరల నిర్ణయం: సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రుల సభ

న్యూఢిల్లీ, ఆగస్టు 26— 1974-75 సీజన్‌కు ఖరీఫ్ పంట్ల విషయంలో ధరల గురించి, ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని గురించి తర్కించడానికి సెప్టెంబర్ నెల ఆఖరున రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేయనున్నట్లు నేడు లోకసభలో వ్యవసాయ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే తెలియజేశారు.

మార్కెటింగ్ సీజన్‌కు ముందే ముఖ్యమంత్రులతో సంప్రతింపులు జరిపిన తర్వాత ధరల విధానాన్ని నిర్ణయించగలమని అయ బాగ్రహం చేశారు ముఖ్యమంత్రుల సమావేశానికి ఇంకా తేదీ నిర్ణయం కాలేదు అయన అన్నారు.

ఖరీఫ్ కనీసపు ధరలను ఇంత వరకు ప్రభుత్వం ప్రకటించకపోవడానికి కారణమేమిటని శ్రీ తరిగొండ వెంకటరామారెడ్డి, ప్రొఫెసర్ నాగేంద్ర సింగ్ అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ షిండే బదులుచెబుతూ, రైతులకు లాభకరంగా వుండే ధరలను చెల్లించే అట్లు చూడడమే ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు.

కనీసపు ధరలకంటే ప్రొక్యూర్‌మెంట్ ధరలు హెచ్చుగా వుంటున్నవని, అందుచేత ఖరీఫ్ ధరలు పెంచడం ఇప్పటికే పూర్తి అయినదృష్ట్యా ప్రొక్యూర్‌మెంట్ ధరలను మార్చమని ప్రకటించే సమస్య గురించి పరిశీలించవలసి వున్నదని మంత్రి శ్రీ షిండే వివరించారు.

శ్రీ ఎస్. ఎం. బెర్రీ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ప్రొక్యూర్‌మెంట్ ధరలకు, ఓపెన్ మార్కెట్ ధరలకు మధ్య వ్యత్యాసం ప్రభుత్వం విశ్వసించడాలదని ఓపెన్ మార్కెట్ ధరలు గిరాకీ, సప్లయిల మీద ఆధారపడి వుంటాయని, దొంగ విల్వలు, తదితర అంశాలు కూడా మార్కెట్ ధరల విషయంలో పాత్ర వహించాలవని తెలియజేశారు.

ప్రభుత్వం ధరల విధానంలో లోపాల వల్ల వ్యవసాయోత్పత్తులలో తగ్గుదల కనిపిస్తున్నదని చెప్పడం సమంజసం కాదని శ్రీ షిండే విశదపరిచారు.

శ్రీ కె. లక్కప్ప అడిగిన ప్రశ్నకు మంత్రి బదులుచెబుతూ ఇటీవలి సంవత్సరాలలో వ్యవసాయోత్పత్తి తగ్గడానికి ప్రకృతి వైపరీత్యాలు, అనావృష్టి కారణాలని పేర్కొన్నారు.

ప్రొక్యూర్‌మెంట్ ధరలను అంతర్జాతీయ ధరలతో ముడిపెట్టాలన్న శ్రీ హెచ్. సి. కవ్వాయ్ సూచనను తాను ఎకీభవించకూడదని మంత్రి అన్నారు.

సైప్రస్ సమస్య

గ్రీక్ ప్రధానితో సమితి కార్యదర్శి సుదీర్ఘ చర్చ

ఏథెన్స్, ఆగస్టు 26— సైప్రస్ సమస్యపై ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాల్డీమ్ నేడు ఇక్కడి గ్రీక్ ప్రధాని కాన్‌స్టాంటైన్ కరమన్లిస్‌తో మూడు గంటలకుపైగా చర్చలు జరిపారు.

డాక్టర్ వాల్డీమ్ నేడు లియన్నామంచి ఇక్కడికు వచ్చారు.

టర్కీయా, అంకారాలలో చర్చలు జరిపిన తరువాత నిన్న మంగళవారంనాడు డాక్టర్ వాల్డీమ్ తిరిగి ఏథెన్స్‌కు వస్తారు.



1974 ఆగస్టు 27 మంగళవారం	1974 ఆగస్టు 28 బుధవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఉ. రా. శుద్ధ నవమి: మా 2.44 మూల: రా॥ 9.42 వర్జ్యం: ఉ॥ 6.13 వరకు, రా॥ 8.00 లకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఉ. రా. శుద్ధ దశమి: సా 4.05 పూ వ్యతీపాత రా॥11.47 వర్జ్యం: ఉ॥ 8.08 నుంచి 9.12 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఇండో-పాక్ చర్చలు

భారత ఉపఖండంలో శాంతి వాతావరణం ఇండియాకు ఎంత అవసరమో, పాకిస్తాన్‌కు అంతే అవసరం. ఉభయ దేశాల మధ్య సాధారణ సంబంధాలు నెలకొనడం ఇండియాకు ఎంత అవసరమో పాకిస్తాన్‌కు అంతే అవసరం; బహుశా పాకిస్తాన్‌కు మరింతగా అవసరం.

ఈ విషయాన్ని ఇస్లామాబాద్ ప్రభుత్వం ఆలస్యంగానైనా గుర్తించినట్టు కనిపిస్తుంది. లేకపోతే, ఆకస్మికంగా అది తన వైఖరి మార్చుకుని ఇండియాతో చర్చలకు సమ్మతించి వుండదు.

ఈ చర్చలు సిమ్లా ఒప్పందంలో రెండవ ఘట్టంగా కదచిన జూన్‌లోనే జరిగివుండవలసింది. ఇవి నిజానికి ఎంతో ప్రధానమైన చర్చలు కావు. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు తిరిగి ప్రారంభం కావడానికి ప్రాతిపదికగా, రాకపోకల, తంతితపాలా సంబంధాల పునరుద్ధరణ జరగవలసి వున్నది. ఇవి అధికారుల స్థాయిలో జరగవలసిన చర్చలు.

కాని, ఇంత సాధారణ విషయంపై చర్చలకు సయితం పాకిస్తాన్ నిరాకరించింది. ఇందుకు దానికి దొరకిన సాకు కదచిన మే 18వ తేదీన ఇండియా జరిపిన అణుశక్తి పరీక్ష. ఇండియా అణ్వస్త్రాలను తయారు చేయనున్నదని ఇది తన భద్రతకు ముప్పు అని పాకిస్తాన్ దుష్ప్రచారం సాగించింది. అణ్వస్త్రాలను తయారుచేయబోమని ఇండియా తనకు సంతృప్తికరంగా హామీలు ఇవ్వాలని, లేకపోతే చర్చలకు సమ్మతించనని భీష్మించింది. ఇండియా ఇకపై అణుపరీక్షలు జరపరాదని కూడా అది షరతు పెట్టింది.

శాంతియుత ప్రయోజనాల నిమిత్తం జరిపే అణుపరీక్షలను విరమించగలనని ఇండియా హామీ ఇవ్వలేదుగాని అణ్వస్త్రాలను తయారుచేసే ఉద్దేశం తనకు లేదని అన్ని దేశాలకు హామీ ఇచ్చినట్టే పాకిస్తాన్‌కు కూడా ఇచ్చింది అయినా, మరికొంతకాలం పాటు పాకిస్తాన్ తన దుష్ప్రచారాన్ని కొనసాగిస్తూ చర్చలకు నిరాకరిస్తూ వచ్చింది.

చివరికి ఏ కారణంవల్ల దానికి మనస్సు మారింతో తెలియదు గాని, ఇటీవల చర్చలకు అంగీకరిస్తున్నట్టు తెలియజేసింది. ఇందుకు కారణాలను వెదకబూనడం అనవసరం. ఇండియాపట్ల తాను సాగించిన వ్యతిరేక ప్రచారం అరణ్యరోదనమైనట్టు పాకిస్తాన్ గ్రహించి వుండవచ్చు. అంతరంగికంగా సంక్షోభాలను ఎదుర్కోవలసి వచ్చిన సమయంలో ఇండియాతో విరోధం కొనసాగించడం ప్రమాదకరమని భయపడి వుండవచ్చు. ఇండియాతో మరొకసారి సంఘర్షణకు పాకిస్తాన్ సైన్యాధిపతులు కూడా విముఖంగా వుండి వుండవచ్చు లేదా ఇండియాతో సమాధానపడడం శ్రేయస్కరమని చైనానుంచి సలహా వచ్చి వుండవచ్చు.

కారణం ఏదైనా, పాకిస్తాన్ పైఖరిలో మార్పు హర్షించదగింది. అయితే, చర్చలను ఆకస్మికంగా రద్దుచేయడం తిరిగి ప్రారంభించడం-రెండూ పాకిస్తాన్ ఇష్టానిష్టాల ప్రకారమే జరుగుతున్న పరిణామం కావడం విచారకరమైనది. పాకిస్తాన్‌తో మొదటినుంచి శాంతియుత స్నేహసంబంధాలనే ఇండియా కోరుతున్నది అందువల్ల సాధారణ సంబంధాల పునరుద్ధరణకు లభించిన ఈ అవకాశాన్ని ఇండియా వినియోగించుకోవలసిందే. కాని వచ్చే నెల 12వ తేదీన ప్రారంభంకానున్న ఈ చర్చల సందర్భంలో పాకిస్తాన్ ఎత్తుగడలను గమనిస్తూ జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం. అణుశక్తి పరీక్షల విషయంలోగాని చర్చనీయాంశాలతో సంబంధం లేని తదితర విషయాలలోగాని హామీలు పొందడానికి పాకిస్తాన్ చేసే ప్రయత్నాలను సాగనివ్వరాదు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం

సమర్థించాలని కమ్యూనిస్టు ఉగ్రవాదుల నిర్ణయం

అలహాబాద్, ఆగస్టు 26— అవినీతి, అధికారగణ, ఇతర సమస్యలపై సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రారంభించిన ఉద్యమాన్ని సమర్థించాలని కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు లెనిన్టు) నిర్ణయించింది.

పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు శ్రీ అనిల్ గుప్త విన్న ఇక్కడొక ప్రకటనలో జైళ్ళలో విచారణ లేకుండా వున్న 40100 మంది సత్వరైట్ వైదీల సమస్యను కూడా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తీసుకోవాలని కోరారు.

ప్రఖ్యాత నర్తకి సోనాల్‌మాన్‌సింగ్‌కు గాయాలు

పశ్చిమ జర్మనీలో కారు ప్రమాదంలో

మ్యూనిచ్, ఆగస్టు 26—కారు ప్రమాదంలో ప్రఖ్యాత భారతీయ నర్తకి శ్రీమతి సోనాల్ మాన్‌సింగ్ గాయపడ్డారు.

ఒక లేడీ రక్షణదారుతో ప్రయాణించిన సందర్భంలో ఆమె ప్రయాణించేస్తున్న కారు ప్రమాదానికి గురైనది. ఆ కారును ఆమె భర్త నడుపుకున్నారు.

రోడ్డు ప్రమాదాలలో బొంబాయి అగ్రస్థానం

న్యూఢిల్లీ, ఆగస్టు 26 — 1972లో 29 575 ప్రమాదాలకు కారణమైన బొంబాయిలోని వాహనాల డ్రైవర్లు "ప్రమాద కారకుల జాబితా"లో అగ్రస్థానం పొందారు. ఈ ప్రమాదాల పరిణామంగా 697 మంది మరణించగా 9 498 మంది గాయపడారు. కేంద్ర రహదారుల పరిశోధనా సంస్థ నాలుగు మెట్రోపాలిటన్ నగరాలలో జరిపిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడయింది.

రోడ్డు ప్రమాదాల విషయంలో కలకత్తా నగరానిది ద్వితీయ స్థానం. అక్కడ మొత్తం 12,013 ప్రమాదాలు జరిగాయి. 475 మంది బాటిల్లో ప్రాణాలు కోల్పోగా, 3,265 మంది గాయపడ్డారు.

ఢిల్లీలో జరిగిన మొత్తం ప్రమాదాల సంఖ్య 5 143 మాత్రమే. అయినప్పటికి 503 మంది మరణించారు.

కర్నూలుజిల్లా గ్రామంలో ఐదుగురి సజీవ దహనం

—కక్షతో ఇంటికి నిప్పుపెట్టిన ఫలితం

స్టీల్ రేకులు బ్లాక్ మార్కెట్‌లో అమ్మకం

కేంద్ర అధికారులకు స్వాధీనం

(ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 24— ఇక్కడ పంజాగుట్టలో వున్న ఒక పెద్ద వర్క్‌షాపు రిజిస్ట్రేషన్ కు సంబంధించిన స్టీల్ రేకులు రెండు లారీలలో సికింద్రాబాద్ పాంతంలోని ఒక ఇనుప దుకాణంలో బ్లాక్ మార్కెట్ రేటుకు అమ్ముతుండగా కేంద్ర ప్రభుత్వ ఉక్కు, ఉమ్మడి కంట్రోలర్ కార్యాలయం అధికారులు పట్టుకున్నారు.

వర్క్‌షాపు కేంద్ర ప్రభుత్వ ఉక్కు గనుల మంత్రిత్వ శాఖ పరిశ్రమలకు కేటాయించే ఈ స్టీల్ రేకులు చాలా విలువైనవి. రెండు లారీల రేకులు కంట్రోలు ధరే సుమారు పాతిక వేలు వుండగలదని తెలిసింది.

భారత దేశంలో మచ్చుకైన రిజిస్ట్రేషన్లలో ఒకటైన లాలా లజపతిరాయ్‌కు చెందిన శ్రీరామ్ రిజిస్ట్రేషన్ కంపెనీకి ఇక్కడ స్టీల్ రేకుల కోటా ఇవ్వబడినదని వర్క్‌షాప్ మేనేజర్, మరియు కంట్రోలర్ శ్రీ ఎం. గోపాలకృష్ణ ఉత్తర్వు ఇచ్చారని తెలిసింది.

పంజాగుట్టలో వున్న ఈ కంపెనీ స్టీల్ రేకులు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతుందన్న సమాచారం తెలిసి, అధికారులు కొంతకాలంగా అక్కడ పనిచేస్తున్నవారి పై వుండారు. మొన్న వారికి కోటా రాగానే అందులో కొంత భాగం లారీలో తరలిస్తుండగా రహస్యంగా ఆ లారీలను వెంటాడారు.

రాణిగంజ్ ప్రాంతంలో ఒక ఇనుప దుకాణంలో అమ్మకం జరుగగానే అమ్మిన వారిని కొన్న వారిని ఆకస్మికంగా పట్టుకొని వాళ్ళనుంచి తీసుకొని వంతుపాలు చేసి, వరకు స్వాధీనపరచుకున్నారు.

కోటా బ్లాక్ మార్కెట్ అమ్మకాలకు సంబంధించి పూర్తి వివరాలను ఆరాతీసేందుకు ఈ కేసు రోజులకు బదిలీచేయబడినట్టు తెలుస్తున్నది. ఇంతవరకు అరెస్టులు ఏమీ జరుగలేదు.

రాష్ట్రపతితో తమిళనాడు ముఖ్యమంత్రి సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 26 — తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేటి సదయం ఇక్కడి రాష్ట్రపతి శ్రీ అహ్మద్‌ను కలుసుకున్నారు. ఆయన శ్రీ అహ్మద్‌కు తన అభినందనలు తెలియజేసారు.

విద్యార్థులలో ప్రజ్ఞను పెంచడానికి కేంద్రం స్కాలర్ షిప్పులు

న్యూఢిల్లీ, ఆగస్టు 26— సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పంలో 10-14 సంవత్సరాల మధ్య వయస్సుగల స్కూలు పిల్లల ప్రజ్ఞా విశేషాలను పెంపొందించడానికి కొత్తగా కార్యక్రమాలను ప్రభుత్వం స్కాలర్ షిప్పులను ఏర్పాటుచేసింది.

ప్రతి సంవత్సరం 25 స్కాలర్‌షిప్పులు ఇస్తారు. వీటిలో 25 శాతం "పూనా" లకు చెందిన పిల్లలకు ప్రత్యేకించారు.

ప్రతి రాష్ట్రానికి కనీసం మూడు స్కాలర్ షిప్పులు వుంటాయి. ప్రతి కేంద్ర పాలిత ప్రాంతానికి ఒక స్కాలర్ షిప్ వుంటుంది.

స్కాలర్‌షిప్పు ఒక సంవత్సరం పాటు ఇస్తారు అయితే సెకండరీ విద్య పూర్తి అయ్యేవరకు, లేదా 18 సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు ఏది ముందు పూర్తి అయితే అంతవరకు ఈ స్కాలర్‌షిప్పును ఏ విద్యార్థికి అందచేయడం జరుగుతుంది.

సంవత్సరానికి అరువందల రూపాయల చొప్పున తడువుకొంటూన్న చోటనే కనీస భోజనానికి ఇస్తారు. అయితే ప్రత్యేక కనీసాలకై మరొక ప్రాంతానికి వెళ్ళినప్పుడు ఈ స్కాలర్ షిప్పు విలువ సంవత్సరానికి 1200 లకు పెంచుతారు.

తమిళ పదం దెబ్బతిన్న ప్రాంతాలలో రైతులకు తక్కువ వడీలేదు మీద దీర్ఘకాలపు ఋణాలివ్వడానికి బ్యాంకు యోచిస్తున్నట్టు మూడ్రోజుల క్రితం ఆమె చెప్పారు.

"బీహార్‌లో ఉద్యమంపై ప్రజాభిప్రాయ సేకరణ"

—ప్రధానికి శ్రీ జయప్రకాశ్ సవాలు

అక్కడ, ఆగస్టు 25—బీహార్ శాసన సభను రద్దుచేసే సమస్యపై, గవర్నర్ మంత్రివర్గం రాజీనామా సమస్యపై బీహార్‌లో ప్రజాభిప్రాయం సేకరించవలసి నదిగా సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రధాని ఇందిరాకు, కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ సి.డి. శర్మకు సవాలు చేశారు.

ఉత్తరప్రదేశ్ విద్యార్థి యువజన సమితి ప్రతినిధులు "బీహార్ అగ్నిస్వాతంత్ర్యం మీద వుంది. ఎంతకాలం ప్రజలు కన్నీరు విస్తూరాలకు ఓర్చి సహించి వుండగలరు?

"బీహార్ మరొక బాంగ్లాదేశ్ అవుతుంది. అక్కడ ఉద్యమం శాంతియుతంగా విజయవంతం అయితే, దేశంలో ఇతర ప్రాంతాలకు విప్లవానికి దారితీస్తుంది' అని ఆయన అన్నారు.

అవినీతి, సాంఘిక అన్యాయాలకు, ధరల పెరుగుదలకు నిరుద్యోగం తీవ్రతకు నిరసనగా జరుగుతున్న ఈ ఉద్యమం నిజమైతే దేశంలో రక్తపాతం హింస జరుగనిదే విప్లవం అన్నది సాధ్యం కాకపోవచ్చు కన్పిస్తున్నది కూడా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

అక్టోబరు రెండవ తేదీ నుంచి బీహార్ ఉద్యమం ఉధృతరూపందరించిన అనంతరం గవర్నరు మంత్రివర్గం రాజీనామా చేయక తప్పదని కూడా ఆయన స్పష్టం చేశారు.

కామరాజయ పార్టీలను వ్యతిరేకిస్తున్నట్లు పార్టీ రహిత ప్రజాస్వామ్యాన్ని కోడుతున్నట్టు చేస్తున్న ప్రచారాన్ని ఆయన గర్హించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

'నేను పార్టీ రహిత ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ వుంటానని ప్రధాన మంత్రి అన్నారు. నేనెప్పుడు అలా అనలేదు. బాల పార్టీ అనిడిందామ కూడా. అయినా, ప్రచారం జరుగుతున్నది. బహుశా దురుద్దేశంతోనే జరుగుతున్నది."

రడెంలో పంచదార ఫ్యాక్టరీ స్థాపనకు ప్రభుత్వం లైసెన్స్

హైదరాబాద్, ఆగస్టు 26— రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన నిజాం షుగర్ ఫ్యాక్టరీకి అదిలాబాద్ జిల్లా కడెంలో ఎంతదారు ఫ్యాక్టరీ నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం లైసెన్సు మంజూరు చేసింది.

రోజుకు 1250 టన్నుల సామర్థ్యం కలిగిన ఫ్యాక్టరీ ఉత్పత్తి చేయగలదని ప్రభుత్వ వర్గాలకు తెలుస్తున్నది.

స్టూడెంట్ నర్సుల సమ్మె కారణాలు

స్వాతంత్ర్య దినోత్సవమైన 1974 ఆగస్టు 15 నాటి నర్సుల నిరవధిక సమ్మెలో వున్నారు. అనేక నర్సుల తరఫిలో సమ్మె అనేది చేయకపోవడం గమనార్హం. చిన్న, పెద్దయువస్త్రంది పాలు ఎండుకొన్న వారిత్యాగమైన ఆంధ్రోద్యమపు సందర్భంలో కూడా ఈ నర్సుల సమ్మెలో పాల్గొనలేదు. అయితే, ఈ సమ్మె సమర్థిస్తున్న కారణాలను పరిశీలించాలి. సమ్మె దారులు ఈ కింది కనీస కోర్కెల సాధనకై ప్రత్యక్ష తర్యత్నం దిగడం జరిగింది.

స్వాతంత్ర్యం సిద్ధించిన మొదట్లో 1947లో అప్పటి ప్రజా ప్రభుత్వం విద్యార్థి నర్సులకు స్టైపెండ్ మొదటి సంవత్సరం 70 రూపాయలుగాను, రెండవ సంవత్సరం 75 రూపాయలుగాను, మూడవ, నాలుగవ సంవత్సరాలకు 80 రూపాయలుగాను నిర్ణయించడం జరిగింది.

కాని, దురదృష్టవశాత్తు ఈ దాపరికాలు జీతాలతో దుస్థితిలో ఎదుర్కొనుచు తీర్చుకుంటున్నారు. ఈ విద్యార్థి నర్సులు 1942 నుంచి నేటివరకు పెరిగిన జీవన వ్యయ మూలమను దృష్టిలో పెట్టుకుని ఈ స్టైపెండ్‌ను రు. 150, రు. 125, రు. 250 వరునగా మొదటి, రెండవ, మూడవ, నాలుగ సంవత్సరాల వరకు హెచ్చించవలసిందిగా కోరుతున్నారు.

యూనిఫారం అలవెన్సుకింద ప్రస్తుతం ఇస్తున్న 60 రూపాయలు చాలినంత లేదని. అందువల్ల యూనిఫారం అలవెన్సు పద్ధతిని రద్దుచేసి, దాని కి బదులుగా అవసరమైన యూనిఫారాలను ప్రభుత్వమే అందజేయాలని సమ్మెకారులు కోరారు.

స్టూడెంట్ నర్సులు వాస్తవానికి విద్యార్థులుగా ఉద్యోగుల సేవకులుగా కణిలో వున్నవారా అని ప్రశ్నించుకోవలసివున్నది. వీరికు స్టూడెంట్ నర్సిస్ అని పిలవబడినా, ఆసుపత్రులలో వారితో రోజుకు 9 గంటలనుంచి 12 గంటలవరకు అనుమతులలో పాకిపోయేలాగుతడం జరుగుతున్నది. రాత్రి డ్యూటీలో వున్నకాలంలో కూడా రోజులో 3 4 గంటలు తరగతులకు హాజరుకావలసివున్నది. అందువల్ల తమకు కావలసినంత నిద్ర, విశ్రాంతి లేక కామరోగులుగా మారే ప్రమాదంలో వున్నామని వారు వాపోతున్నారు. తమకు, వారిపైవున్న పని భారాన్ని తగ్గించవలసిందిగా వారు కోరుతున్నారు.

పరిశీలన పద్ధతులు: ప్రస్తుతం విద్యార్థి నర్సులు ఏ ఒక్క పేషెంటు ఉత్పత్తులు కాలేకపోయినప్పటికీ, ఆ సంవత్సరం నుంచి మొత్తం తప్పనిసరిగా ఎరిగిణిలుపబడి అరు నెలలు పనులకు నెట్టబడుతున్నారు. దీనికిముందుగా తమకు కంట్రాక్టుమెంటరీ పరీక్ష ప్రవేశపెట్టి, ఆ తప్పక ఒక్క పేపరు పూర్తిచేయనందు అవకాశం కల్పించవలసినదిగా కోరుతున్నారు.

ప్రస్తుతం మన రాష్ట్రంలో 15 వందలమందికి పైగా శిక్షణపొందిన నర్సులు నిరుద్యోగంతో బాధపడుతున్నారు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్‌వారి సిఫారసుల ప్రకారం ఆసుపత్రులలో ఆయిదుగురు రోగులకు ఒక నర్సు చొప్పున జిల్లా, తాలూకా, తదితర ఆసుపత్రులలో పన్నెండుగురు రోగులకు ఒక నర్సు చొప్పున వుండితీరాలని స్పష్టంగా పేర్కొనబడింది. దీనికి విరుద్ధంగా జనరల్ ఆసుపత్రులలో పదిమంది రోగులకు ఒక నర్సు చొప్పున, మిగిలిపోతే పదిహేనుమందికి ఒక నర్సు చొప్పున ప్రభుత్వం నియమించడం జరిగింది.

అయితే, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఉద్యోగుల సంఖ్య 21531 ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్‌వారి సిఫారసు ప్రకారం శిక్షణ పొందిన నర్సులను నియమిస్తే పేరిట సెకండ్ గ్రేడ్ ఉద్యోగ సమస్య ఎదిస్కారం కాగలదు.

ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం విద్యార్థి నర్సులు పాటుపడి ఒక మాసం పాటు పాటుకొనవలసి వుంటే అనుమతి పని క్రమంగా సాగుతుంది ఉద్యోగంతో ఎదో అంటిపాకాలతో స్టూడెంట్ నర్సులకు మాత్రం 360 రోజులలో ఒక్కరోజు కూడా సెలవు మంజూరు చేయడం జరిగేదంలేదు. అంతేకాక, అదనపు ఉద్యోగం కాని, తదితర అత్యవసర సమయాలలో కాని, ఏ కొద్ది సేపు వినియోగించుకున్నప్పటికీ, వారిని అరు నెలల కాలం పెనుకకు నెట్టడం జరుగుతున్నది. ఈ విషయంలో వారికి తగినంత న్యాయం జరిగేటట్లు చూడాలని వారు కోరుతున్నారు.

ఇవి సమ్మెదారుల న్యాయమైన కోర్కెలు అయితే, ఈ సందర్భంలో మరొక మాట కూడా చెప్పారు. సమ్మెదారుల కోర్కెలను పూర్తిగా ఆమోదించినా, ప్రభుత్వానికి ఏడి ఒకటి రూపాయి కూడా కాదు. సుమారు 30 కోట్ల రూపాయలకు పైన్న రాష్ట్ర ప్రభుత్వ ఎద్యం ఆరోగ్య బడ్జెట్లలో ఇది ఎంతో పెద్ద మొత్తంకాదు. అంతేకాక, నర్సింగ్ కణిలో చేరేవారు సాధారణంగా ఆర్థికంగాను, సామాజికంగాను చాలా వెనుకబడినవారు వారికి చేస్తున్నట్టు పొందుకుతోడు వారు కొంత పైకొన్న తమ ఇంటివద్ద మంది తెచ్చుకొనే అవకాశం లేనివారై వుంటారు. వారి యోగక్షేమాలపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం.

—టి. సుబ్బలక్ష్మి,
ప్రధాన కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ నర్సెస్ అసోసియేషన్.

భారత, బంగ్లాలతో సత్సంబంధాల ఏర్పాటుకు చైనా ఆసక్తి

ఢాకా, ఆగస్టు 26— భారత, బంగ్లాదేశ్‌లతో సంబంధాలను మెరుగు పర్చుకోవాలని, అయితే అదేసమయంలో, ఇండియా బంగ్లాదేశ్‌లు పారస్పరిక సంబంధాల ఏర్పాటుకు పాటుపడాలన్న అభిప్రాయం చైనా తన దృష్టిలో వున్నదని తెలుస్తున్నది.

"సమస్యలన్నింటి అన్ని దేశాలతో చైనా సత్సంబంధాలు ఏర్పరుచుకునే రోజు వస్తుందంటే వేచి వున్నాను" అని చైనా ఉపప్రధాని హోయాన్ బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి కోండకార్ ముష్తాక్‌తో అన్నట్టు తెలుస్తున్నది.

సత్సంబంధాలలో ఒక దేశం రాజధాని కడదిన నేడు జరిగిన సమావేశం జరిగినట్టు వెల్లడించిన విశ్వసనీయంగా తెలియవచ్చింది.

బంగ్లాదేశ్ అవతరించిన తరువాత ఆ రెండు దేశాల మధ్య ఎర్పడిన గణనీయమైన తొలి సమావేశం అది. ఆ దమ్మిలో ఆ అభిప్రాయాలు ఈ సంబంధాలకు గణనీయమైన ప్రోత్సాహాన్నిస్తాయి.

పెన్షన్ పాత నిబంధనలు

హైదరాబాద్, ఆగస్టు 24— పాత నిబంధనలకు పెన్షన్ కొనుగోలుకు ప్రభుత్వం మరొకసారి ఉద్యోగులకు అవకాశమిస్తూ ఉత్తర్వులు చేసింది.

1961 మార్చి 31 వ తేదీలోపల పెన్షన్ పాత నిబంధనలను కొందరు ప్రభుత్వోద్యోగులు తెలియక కొనుగోలు చేయలేదని అందువల్ల ఉద్యోగపరిగా 1961 నిబంధనలకు పెన్షన్ నిబంధనలు వర్తించక తప్పలేదని. ప్రభుత్వానికి కొందరు తెలియచేసిన పరిణామంగా రాష్ట్రప్రభుత్వం ఈ అవకాశం ఇచ్చింది

బొంబాయి ఆగస్టు 26 — బొంబాయికి 6880 కిలోమీటర్ల దూరంలో జపాన్ దీవులకు సమీపాన సిపిక్ మహాసముద్రం ప్రాంతంలో ఓ మోస్తరు భూకంపం సంభవించినట్టు ఇక్కడ కొలంబో వద్ద ఇక్కడ కేంద్రంలో రికార్డు అయింది.

కాశ్మీర్ సమస్యపై జరుగుతున్న చర్చలు

పాకిస్తాన్ కలవరపాటు

శ్రీనగర్, ఆగస్టు 25— ఢిల్లీలో ప్రస్తుతం జరుగుతున్న చర్చలు కాశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించే దుకు మెరుగవుతున్నట్టు అవకాశాలపై పాకిస్తాన్ కలవరం చెందుతున్నట్టు కనబడుతున్నది

ఢిల్లీ తర్కాలు పలు వదం అయినవిషయంలో జమ్ము స్వాధీనంలోవున్న "ఆజాద్ కాశ్మీర్" లో దౌర్జన్యకాండ చెలరేగుతుందని పాకిస్తాన్ భయపడుతున్నది.

1947లో కాశ్మీరు ఆక్రమణ ద్వారా కాశ్మీర్ సమస్యను" సృష్టించిన అనంతరం పాకిస్తాన్ తన ఆధీనంలోవున్న "వ్యయం నిర్వహించిన" ప్రాంతాలలో ఎన్నికలు జరపాలని ప్రయత్నం చేస్తోంది. ఇందుకు ఆ ప్రాంతం ప్రజలు సహకరించలేదు. ఇక ఢిల్లీలో జరుగుతున్న చర్చలు ఫలితం ఏమిటో తెలియదు.

భారతదేశం ఋణాల చెల్లింపులో సర్దుబాట్లు

కిసింజర్ ఇండియా పర్యటనలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 25— ఇండియా అమెరికాకు చెల్లించవలసిన వున్న "ఫారిన్ లోన్" చెల్లింపు కొన్ని సమస్యలు తరిగి హర్షించ అంశం అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ భారత దేశం పర్యటన సందర్భంగా జరిగే చర్చలలో ప్రముఖంగా వస్తారనుకు రాగలదని ఆశించబడుతున్నది.

ఇండియా ఋణదాతలలో అమెరికాది అగ్రస్థానం. భారత దేశం అమెరికాకు చెల్లించవలసిన బకాయిలు 1974 ఎప్రిల్ ఒకటవ తేదీ నాటికి 2 661.95 కోటి రూపాయల మేరకు వున్నాయి మొత్తం ఎదికి ఋణాలు 6 974.24 కోట్ల రూపాయల మేరకు వున్నాయి 1973-74 అమెరికాకు ఋణాల చెల్లింపు 285 51 కోట్లు వుండగా, 48 కోటు వడీ రూపంలో చెల్లించడం జరిగింది

ఇప్పటిదాకా అమెరికా ఇండియాకు ఇచ్చిన మొత్తం సహాయం 3 513 98 కోట్లు. అందు మొత్తం విదేశీ ఋణంలో సగానికి ఒక వంతు వుంది

ఇండియాకు అమెరికా ఇచ్చిన అప్పులు ఇలా వున్నాయి.

దాదాపు చెల్లించవలసిన అప్పులు: 3024.27 కోట్ల రూపాయలు, రూపాయలలో చెల్లించవలసిన ఋణాలు 488 01 కోట్ల రూపాయలు

ఇండియా ఋణదాతల్లో 1967 ఎయిడ్ ఇండియా కన్సార్టియం తిరిగి ప్రధానం ద్యాంకి పరిశీలించింది. భారతం, 1968-69 నుంచి 1970-71 వరకు మూడేండ్లపాటు ఏటా ఎదిక్కొన్న దాదాపు పన్నుల ఋణాలను సర్దుకోవడానికు సహాయం గ్రాంటు చేయడానికి కన్సార్టియం విన్నవించింది. దీనికి 1971-72 కు బాగా పొడిగించారు.

తదుపరి 1972-73, 1973-74 సంవత్సరాలకు ఒక్కొక్క సంవత్సరానికి 20 కోట్ల డాలర్ల చొప్పున సహాయం ఇండియాకు సర్దుబాటు చేయాలని బ్యాంకు సిఫారసు చేసింది.

కూరగాయల పచ్చతనంలో కూడా కల్తీ

న్యూఢిల్లీ, ఆగస్టు 25—మార్కెట్టులో విక్రయించే కూరగాయలకు వుండే పచ్చదనంగు చాలా వాటికి ప్రకృతి సిద్ధంగా లభించింది కాదు. కాగా కనబడకుండా వాటికి విష పూరిత మైన "కాపర్ సల్ఫేట్"తో తయారైన పచ్చరంగు వేస్తున్నారు.

భారత వినియోగదారుల సంఘం జరిపిన సర్వేలో ఈ విషయం బయటపడింది.

"కాపర్ గ్యాస్" ద్వారా కృత్రిమంగా కాయలను పక్వానికి తెచ్చే పద్ధతిని ఇటీవలే కనుగొన్న ఈ సంఘం. పెద్ద పెద్ద నగరాలలో లభించే మామూలు కాయగూరలు కలుషితమైనవి పడిపోయినవని కూడా కనుగొన్నది ఎండిపోగానికి "పచ్చదనం" వేసి "కాలా"గా కనుపడుతున్నారని కనుగొన్నది ఈ రకమైన కల్తీలు. విదేశాలు. అదుకోళ్ళ సంబంధమైన ఋణాలు పట్టే అవకాశాలు వున్నాయి.

కలకత్తా బొగ్గుగనులంటి మార్కెట్లలో ఈ కల్తీ పెద్ద ఎత్తున జరుగుతున్నది.

విషమించిన ఆహార పరిస్థితి

రాజ్యసభలో కాంగ్రెసు సభ్యుని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 26— రాజ్యసభలో నేడు ఢిల్లీలో ఏర్పడిన తీవ్ర ఆహార పరిస్థితి గురించి చర్చ జరిగినప్పుడు ఆహారం విషయంలో ప్రభుత్వం విస్తృతపూర్వకమైన విధానాన్ని అనుసరించకపోతే ఆహార కలహాలను మాత్రమేకాక, కిసవాన్ని కూడా ప్రభుత్వం ఎదుర్కొనవలసి రాగలదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎం. జి. మిలకర్ హెచ్చరించారు.

ఉపాధ్యాయిత్వం ఏర్పాటు విధానాన్ని విడనాడి, జాతీయ మార్గాన్ని అవలంబించవలసిందిగా వ్యవసాయ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండేను శ్రీ మిలకర్ కోరారు.

అయితే, దేశంలో తీవ్రమైన పరిస్థితిని సమర్థవంతంగానో, వ్యత్యాసంగానో పరిష్కరించడానికి ప్రయత్నించరాదని సభ్యులను మంత్రి వదే వదే కోరారు.

దేశంలో నిరుటికంటే ఈ ఏడాదిలో ఆహారధాన్యాల విత్తనాలు హెచ్చుగా వున్నాయి. అంటే నిరుటికంటే ఈ సంవత్సరం ఆహారధాన్యాల విత్తనాలు 70 లక్షల నుంచి 90 లక్షల టన్నుల వరకు అధికంగా కలవని అయితే, గోధుమ విషయంలో కొన్ని చిక్కులు ఎదుర్కొంటున్న విషయం కూడా సభకు మంత్రి చెప్పారు.

ఈ సావధాన తీర్మానం ఢిల్లీలోని ఆహార పరిస్థితికి పరిమితమై వున్నప్పటికీ, దాదాపు గంటసేపు జరిగిన చర్చ మొత్తం దేశంలోని ఆహార పరిస్థితి పై చర్చగా మారింది.

పోలీసు సిబ్బంది పిల్లలకు స్కాలర్‌షిప్‌లు

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి

హైదరాబాద్, ఆగస్టు 26— ఇటీవలి ఎస్. ఎస్. సి. ఇంటర్ మీడియెట్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన కృతార్థులైన పోలీసువారి పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్పులు ఇస్తూ పోలీసు వంశీయం ఉపసంఘం ఇటీవల కన్నుడి ఐ జి శ్రీ అబుల్ వలాంఖాన్ అధ్యక్షతన సమావేశమై నిర్ణయించింది

ఇంటర్ మీడియెట్, డిగ్రీ, డిప్లొమా, ప్రొఫెషనల్ కోర్సులు తదుపరుతున్న పోలీసువారి పిల్లలకు వంశీయ నిధి నుంచి ఇప్పటికే విద్యా సంబంధమైన కన్నెవాన్లు అభిస్తున్నాయి.

శ్రీ ఎల్. ఎన్. మిశ్రాపై శ్రీ జయప్రకాశ్ ఆరోపణ

పాట్నా, ఆగస్టు 2— ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో కొత్త రైల్వే మార్గాలు నిర్మించగలయని చెబుతూ కేంద్రమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా "రాజకీయపు ఆట ఆడుతున్నారని సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆరోపించారు.

తమిళనాడు అసెంబ్లీ కొత్త సమ్మెల ప్రతిపాదనలకు సంబంధించిన రెండు అధికారపు బిల్లులను ఆగస్టు 22 వ తేదీన తమిళనాడు అసెంబ్లీ ఆమోదించింది.

భారతదేశం ఋణాల చెల్లింపులో సర్దుబాట్లు

కిసింజర్ ఇండియా పర్యటనలో ప్రస్తావన

చెల్లించవలసిన ఋణాలు 488 01 కోట్ల రూపాయలు

ఇండియా ఋణదాతల్లో 1967 ఎయిడ్ ఇండియా కన్సార్టియం తిరిగి ప్రధాన ద్యాంకి పరిశీలించింది. భారతం, 1968-69 నుంచి 1970-71 వరకు మూడేండ్

ఆల్ వి. వి యస్. కళాశాల.
ధరణికోట-అమరావతి

గమనిక

ఉద్యోగముల ఇంటర్వ్యూ తేదీలలో మార్పు

కళాశాల ప్రకటనలో వివరముగా ది.1 9-74 న జరుగవలసిన ఇంటర్వ్యూ తేదీ 6-9-74 కు మార్చబడినది.

కార్యదర్శి,
ఆల్ వి. వి. యస్. కాలేజీ కమిటీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
కళా సంస్కృతి శాఖ

పశువుల వేలం నోటీసు

కుమూరు మండలం గంప్సీ మంద్రా మిత్రకు పాడి పశువుల వద్దకు, దూడలు (ఆవులు-బర్రెలు) ప్రభుత్వ డైరీఫారం నిర్వాహకుల్లు ఆవరణలో తేది 8-9-74 అదివారం ఉదయం 9 00 గంటల నుండి బహిరంగముగా వేలం వేయబడును.

వేలంలో పాల్గొనదలచిన వారు రూ 200/-లు తమ తరఫున డైరీఫారం సూపరింటెండెంటు వద్దనుండి బారీ కొన్నాలయం నుండి తీసుకొనవలయును.

(సం) సి గాంధీదాస్,
మేనేజింగ్ డైరక్టర,
ప్రభుత్వ డైరీఫారం,
విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీశాఖ

మిరియముల అమ్మకపు టెండరు నోటీసు

సుమారు 950 కిలోల మిరియముల వేలము పేరుతో కాఫీ ప్లాంటేషన్ కార్మికులు వారి కొన్నాలయమునందు అమ్మకమునకు సిద్ధముగా నున్నది. కొనుగోలుదారులు కిలో ఒక్కంటికి (వేలం పాట్లు మినహా) ఎంత మూల్యము చెల్లించుదురో ఏలు టెండరు ద్వారా 13-9-74 తేదీ సాయంకాలము 4 00 గంటలకు గా తెలుపనగలరు. అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు టెండర్లు తెరువబడును. అవసరమైనచో టెండరు అమ్మకము రద్దు చేయు హక్కు కలదు.

ఇతర వివరములు ఈ కొన్నాలయము నుండి పొందవచ్చును.

ఎస్టేటు మేనేజరు
కాఫీ పాలేనము గ్రాజ్టు,
వర్సీపట్టణము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వస్త్రాలు వర్క్సు (ఆర్ & బి) డివిజన్ మెంటు

అమ్మకపు నోటిఫికేషన్

Lr. No. 2595/A7/74/W
Dated 6-8-74

దిగువ తెలియపరచిన ఈ డివిజన్ మెంటు యొక్క అసిస్టెంట్ మెషినరీ-అసిస్టెంట్ ఇంజనీర్ (ఆర్ & బి) టి & యం వర్క్షాపు విజయవాడ వారి కొన్నాలయపు ఆవరణయందు 12-9-74 తేదీ ఉదయం 11 00 లకు అసిస్టెంట్ ఇంజనీర్ (ఆర్ & బి) టి & యం. వర్క్షాపు, విజయవాడ వారిచే బహిరంగ వేలములో అమ్మబడునని ఇందు మూలముగా తెలియపర్చబడినది.

పాడైన పాల్గొనదలచినవారు, వేలం జరిగే ముందు ప్రతి అయిటమునకు పాట మొత్తములో 5% సొమ్ము డిపాజిట్ చేయాలి. ఎన్నికకాని వారిదాడు డిపాజిట్ సొమ్ము వేలము పూర్తి అయిన వెంటనే వాపసు చేయబడును

సామగ్రి టి & యం వర్క్షాపు, విజయవాడలోనుండు పున్నది వర్క్షాపు పనిచేయు ఏ రోజునైనా మధ్యాహ్నం 1.00 నుండి సాయంత్రం 5.00 వరకు పరిశీలించుటకు కోరుకు తెరచి వుంచబడును ఇంకా వివరములకు అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్ & బి) టి & యం వర్క్షాపు విజయవాడ వారిని సంప్రదించవచ్చును.

ఎక్కువ అయిన పాటదారులు, అమ్మకము జరుపబడినట్లు వారికి తెలియపరచిన 30 రోజులలోపు మిగిలిన సొమ్ము చెలించాలి. అట్లు చెల్లించనిచో ఎ పి జనరల్ రూల్ కోడ్ యొక్క అపెండిక్స్-XII లోని పరిధిలో డిపాజిట్ సొమ్ము ప్రభుత్వ పరమగు చేయబడుతుంది.

వివ. సామగ్రి వేలు మొత్తం ప్రభుత్వపు సొం. పాట
1. అక్సెస్ రోడ్ రోలర్ సొం. 7351 (As is where is basis) 1 No రు. 2 000
2. మూలి కీలర్ దానిపై మాత్రమే 1 No రు. 300

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
(ఆర్ & బి)
టి & యం డివిజన్, విజయవాడ.

నెల్లూరుజిల్లాలో గ్రామీణ విద్యుదీకరణకు 19 లక్షలు

నెల్లూరు ఆగస్టు 26— 1974-75 వ సంవత్సరంలో, కోనా ఆంధ్ర ప్రాంతం అభివృద్ధి పథకం క్రింద, నెల్లూరు జిల్లాలో గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం అమలుకు రు. 19.5 లక్షల మొత్తం మంజూరు చేసినట్లు విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీరు మొన్న ఇక్కడ జరిగిన జిల్లాపరిషత్తు సమావేశంలో తెలిపారు.

ఈ మంజూరు అయిన ఈ మొత్తం నుండి రు. 12.5 లక్షలను జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలకు విద్యుత్తు కిరణాలు కల్పించడానికై వినియోగించడం జరుగుతుందని అయన పేర్కొన్నారు.

కొత్తగా విద్యుత్ వసతి కల్పించబోయే వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన వివరాలను తయారుచేస్తున్నట్లు అయన తెలిపారు.

సమావేశానికి నెల్లూరు కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య అధ్యక్షత వహించగా నెల్లూరు జిల్లాలోని మెట్ట తాలూకాలైన కందుకూరు, కావలి, ఆత్మకూరు తాలూకాల పైన్లు ప్రాముఖ్యాన్ని గురించి పెద్దయెత్తున ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా వున్నదన్నారు.

అరుణ అమృతాల నిధులను ఎగుమతికి అర్హత కలిగివున్నవని వరలక్ష్మి వ్రత్తికి మార్కెట్టులో మంచి గిరాకీ వున్నదని ఈ రెండు పంటలు రైతులకు మంచి లాభాలను చేకూర్చి పెడతాయని అయన చెప్పారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎం. గోపాల కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ. దుర్బలవర్గాలకు తాగునీరు సరఫరాకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు.

వ్యవసాయ భూములకు నీటి పారుదల సౌకర్యాన్ని కల్పించడం అవసరం అని అయన అన్నారు. జిల్లా కలెక్టరు అధికారులు ప్రాధాన్యతనివ్వాలని కోరారు.

ఈ సంవత్సరం అయిన ఈ మొత్తం మంజూరు రు. 12.5 లక్షలను జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలకు విద్యుత్తు కిరణాలు కల్పించడానికై వినియోగించడం జరుగుతుందని అయన పేర్కొన్నారు.

నెల్లూరు జిల్లాలో సహకార రంగంలో నత్కొండ ఫ్యాక్టరీ స్థాపనకై సందర్శకుడు యిల మేరకు బాకీ పడిన రూ 3 10 లక్షల మొత్తాన్ని తీసుకోవడం జరిగిందని అయన చెప్పారు.

నెల్లూరు జిల్లాలోని ఆరు తాలూకాలలో నిత్య సంబంధమైన సందర్శకుల అభివృద్ధి పథకం అమలుకు 25 లక్షల రూపాయల మొత్తాన్ని భూమి తనఖా బ్యాంకుల ద్వారా మంజూరుచేసినట్లు అయన తెలిపారు.

చెట్ల వేళ్ళనుంచి కాంతి కిరణాలు

కృష్ణానగరి, ఆగస్టు 26 — ఇక్కడికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలో ఒక జాతి చెట్ల వేళ్ళు కాంతి కిరణాలను వెదజల్లుతున్నాయి.

ఒక గృహస్థు శ్రీ జగదీశ్ విశ్వాస్ తన ఇంటి పెరటిలో కొన్ని చెట్ల కొమ్మలను నరికివేశాడు. తరువాత ఆ చెట్ల వేళ్ళ మంచి కాంతికిరణాలు వెలువడడం అయన గమనించాడు. మరునాడు అయన ఆ చెట్టు వేళ్ళను దూపుడానికి తుప్పు చూడగా తిరిగి అదే వింత కనబడింది.

చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆ చెట్లను దూపివెయ్యకుండా జాగ్రత్తగా చెప్పుకుంటున్నారు.

ప్రభుత్వోద్యోగాలకు: వయఃపరిమితి

("ఆంధ్రజ్యోతి" వార్తావిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— ప్రభుత్వోద్యోగాలలో జోనల్ కి వయఃపరిమితిని మార్చే విషయం ప్రభుత్వానికి వచ్చినవి వలసిందిగా విశాఖ విద్యుద్యోగుల సంఘం తరపున మొన్న ఒక వినతిపత్రం కార్మిక మంత్రి శ్రీ లక్ష్మణదాసును కలిసి విజ్ఞప్తి చేసింది.

అర్హత కాని ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో నమోదు చేసుకున్నప్పటి వయస్సును మాత్రమే పరిగణలోనికి తీసుకోవాలని, అంతేగాని ఉద్యోగాలలో చేరే ముందు వయస్సు పరిగణించరాదని కూడా ఆ ప్రతినిధివర్గం కోరింది. ఎంతో కష్టంగా ఉద్యోగాలు అభిస్తున్న దృష్ట్యా ఇది అవసరమని వారు పేర్కొన్నారు.

ప్రతినిధివర్గంలో శ్రీమతి డాక్టరు పొడుగు శకుంతల, శ్రీ జి. వి. రమణ, శ్రీ అప్పుడ్యం అప్పారావు, శ్రీ గుండు అప్పలరాజు కూడా వున్నారు.

సర్గీకృత ప్రకటనలు

మెషినరీ

కొనండి. మోడి ఎక్స్పోర్టు క్వాలిటీ లేథ్లు, డ్రిల్లింగ్లు, షేపర్స్ హాక్సా, గ్రైండర్స్, హాబివర్లు, మోటార్లు, తల్స్ స్పాంగ్స్, అల్/గాస్ వెల్డింగు సెట్లు, బ్యాట్ వెల్డర్లు, కంప్రెసర్స్, స్ప్రెసెస్, పాలిష్లు, వండలకొలది మెషినరీలు రెడీగా లభించును. దక్షిణ దేశమంతటా వేలకొలది మెషినులను చేయుచున్నవి. 5 సం॥ గ్యారంటీ అత్యల్పధరలు 28/N/7 పోస్టాఫీసువీధి. మద్రాసు-1 లోని షోరూమ్ సందర్శించి సంతృప్తి చెందండి. హైరవర్సేజ్ వెంటనే ఎర్పాటుచేయబడును.

నోటీసు

ది కాకినాడ జూట్ ప్రెస్ లిమిటెడ్
కాకినాడ

పై కంపెనీ యాజమాన్యంలో పత్రులకు ఇందుమూలముగా ఇండియన్ కంపెనీ అక్టు 641 B సెక్షను నవరించి ఇచ్చిన నోటీసు.

పై కంపెనీ 15-7-1974 తేదీన అత్యవసర సర్వసభ్య మీటింగు (Extraordinary General Body Meeting)లో ఆమోదించిన ప్రెసిడెంటు రిజల్యూషను ఎకారము శ్రీ ఏ హెచ్. వి. సర్వేశ్వరాయణగారికి నెలకి రు. 600/-ల రెమ్యూనరేషను ఇచ్చేవరకు విశ్వాసంతో ఇచ్చుటకు అనుమతి నిమిత్తము కేంద్రప్రభుత్వపు కంపనీ లా బోర్డు వారికి సెక్షన్ 269, 198 309 ఇండియన్ కంపెనీ అక్టు క్రింద అప్లికేషను పంపబడినది.

By order of the Board
ది 24.8.74 కాకినాడ.

టెండరు నోటీసు

కాలాల గ్రామ పంచాయతీ

కర్నూలు జిల్లా నంద్యాల తాలూకా కాలాల గ్రామ పంచాయతీ పరిధిలో హైస్కూలు కొటాల గ్రామంలో ఈ దిగువ పనులు చేయుటకు రు. 1-8-74 వ తేదీన సాయంత్రము 3.00 గంటలకు పంచాయతీ కార్యాలయములో శ్రీ డి. పి. యాదవ్ మెంబరు సమక్షములో చెప్పారు. పిల్లల విషయమై అమలరింపదగు జాబితా ఏకాంపై ప్రభుత్వం నిర్ణయం ప్రకారం అగున వరకే ప్రవేశపెడుదు.

అర్బన్ ఆర్ట్ కమిషన్

మద్రాసు, కలకత్తా, బొంబాయి నగరాల అందం చెడిపోకుండా ఉండేందుకు తమిళనాడు, ఎస్సారు పశ్చిమబంగ, పంజాబ్ ప్రభుత్వాలకు అర్బన్ ఆర్ట్ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరినట్లు కోర్టు పరాయ మంత్రి శ్రీ ఎస్ నిహాల్ సింగ్ లోక్సభలో ప్రశ్నోత్తరాలలో తెలిపారు.

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు

చంబల్ నదిపై వంతెనకు మరమ్మతులు

న్యూఢిల్లీ, ఆగస్టు 26— చంబల్ నదిపై వంతెనకు మరమ్మతులు చేపడుతున్నట్లు రాజస్థాన్ ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని ప్రభుత్వం నేడు లోక్సభలో హామీ ఇచ్చింది.

వంతెనను బలపరచుటకు చేయాలా లేక కొత్త వంతెన నిర్మించాలా అనే విషయం పండితు వచ్చిన అనంతరం నిర్ణయిస్తారని కేంద్ర రవాణా మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి చెప్పారు.

విద్యా, ఆరోగ్యపథకాలపై ప్రభుత్వం కృషి

14 ఎళ్ళవరకు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడంతోపాటు 15 అంశాల కార్యక్రమాన్ని, పేదలకోసం సమగ్రమైన ఆరోగ్యపథకం ఒకటిని ప్రభుత్వం అమలు పెడుతున్నట్లు విద్య, సాంఘిక సంక్షేమ శాఖ ఉపమంత్రి శ్రీ డి. పి. యాదవ్ మెంబరు లోక్సభలో చెప్పారు. పిల్లల విషయమై అమలరింపదగు జాబితా విషయంపై ప్రభుత్వం నిర్ణయం ప్రకారం అగున వరకే ప్రవేశపెడుదు.

యువజన కాంగ్రెసు ప్రదర్శనకు రొమ్మిది ప్రత్యేక రైళ్ళు

ఆగస్టు తొమ్మిదన రాజధానిలో జరిగిన యువజన కాంగ్రెసు ప్రదర్శనలో పాల్గొనేందుకు వచ్చే కార్యకర్తల సౌకర్యం కొరకు వివిధ ప్రాంతాల నుండి రొమ్మిది ప్రత్యేక రైళ్ళు నడిపినట్లు రైల్వేశాఖ ఉపమంత్రి మహావీర్ విద్యార్థి నేడు రాజ్యసభలో చెప్పారు. ఈ రైళ్ళలో ప్రయాణించిన వారికి 7422 టిక్కెట్లు జారీ చేసినట్లు కూడా అయన తెలిపారు. మామూలుగా ప్రజలకు ఏ సదుపాయములు ప్రత్యేక రైళ్ళు ఇస్తారో, అవి సదుపాయములు వీటికి నడిపినట్లు శ్రీ బురేషి చెప్పారు.

రాబీ సీజన్‌లో 3 కోట్ల టన్నుల గోధుమల

లూధియానా, ఆగస్టు 26— వచ్చే రాబీ సీజన్‌లో మూడు కోట్ల టన్నుల గోధుమ ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం చెప్పారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు కృషిచేయాలని అయన ఉద్బోధించారు.

పెసలు, అపరాలు, నూనెగింజలు గోధుమ పరిశోధన కార్యక్రమంలో రాష్ట్రంలో ప్రతి పనుకకీ ఒక్క అధికారి వ్యవసాయ నిపుణులు, ఎరువులు, నీటి సరఫరా యోగ్యం, పంటల పరిరక్షణ అధికారి వ్యవసాయ నిపుణులు రైతులకు సహాయపడుతారని శ్రీ సుబ్రహ్మణ్యం మీడియాకు తెలిపారు.

ఆల్ ఇండియా వీట్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం ఉన్నారు. వ్యవసాయ ఎరువుల సంస్థ డైరెక్టర్ జనరల్ డా॥ దేవీదత్ పంత్ మాట్లాడుతూ ఈ సమావేశం ఇరు రోజులు జరుగుతుందని తెలిపారు. పూర్వపు సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలు అమలు జరిగాయా లేదా అనే విషయం ఈ సమావేశంలో సమీక్షించబడుతుందని అయన తెలిపారు.

రాష్ట్రంలో తూకాలు, కొలతల విభాగం అధికారుల దాడులు

హైదరాబాద్, ఆగస్టు 26— హైదరాబాద్ నగరంలో పంజాగుట్ట, ఖైరతాబాద్ అమీర్ పేట్ ప్రాంతాలలో ఆటో, రిక్షా మిల్లులు, వివిధ దుకాణాలలో తూకాలు, కొలతల విభాగం అధికారులు నిన్న దాడులు జరిపినట్లు తెలిసింది. పెట్రోల్ బంకులను పరిశీలించారు. పారిశ్రామిక వాణిజ్యపు వ్యాపారులు మాత్రమే కాకుండా కొలతల కంట్రోలర్ శ్రీ ఎం. ఎస్. ప్రభాకర్ రావు ఇతర వివిధ అధికారులతో ముమ్మరంగా తనిఖీలు జరిపినట్లు తెలియజేశారు.

పేట్లబురుజు, పి. కె. రోడ్ ప్రాంతాలలో ఉన్న కిరాణా దుకాణాలు, మిల్లులు, ఇతర ప్రాంతాలలో తనిఖీలు జరిపినట్లు తెలిసింది. ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతున్నట్లు తెలిసింది.

సింహాచలం భక్తులకు చర్మవ్యాధులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఆగస్టు 26— సింహాచలంకొండపై వెలసిన శ్రీ లక్ష్మీ నృసింహస్వామిని దర్శించుటకు వచ్చే యాత్రికులు బస్సులు కొండపైన తలనీలాలు ఇచ్చి రావడం వల్ల ఇదే విధంగా తలనీలాలు ఇవ్వకోరే భక్తులకు క్షురకర్మచేసే క్షురకులు ఇటీవలి కాలంలో తలనీలాలు కత్తెరలు తుప్పుగా వుండకపోవడమే కాక క్షురకర్మ చేసిన తరువాత చేతులు కూడా కడుక్కోవడంలేదని ఈ కారణాన చిరిగిన జుట్టు తీయించుకున్నవారి తలలకు చర్మవ్యాధులు వస్తున్నాయని తెలుస్తున్నది.

గత 10వ తేదీన అక్కడ క్షుర కర్మ కాలంలో జరిపిన ఒక వైద్యుడు ఎక్షిమా (చర్మ వ్యాధి కిరణాలైన పరిశీలనగా ఇక్కడి నాయక ఎం. ఆర్. జి ఆసుపత్రిలో ఇంకా చికిత్స పొందుతూనే వున్నారు.

సింహాచలం కొండపై ఇదే విధంగా తలనీలాలు యిచ్చినవారు చర్మ వ్యాధులకు గురై ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.

ఢిల్లీలో ముఖ్యమంత్రి, పి. సి. సి. అధ్యక్షుని చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 26—ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, పి సి సి. ప్రెసిడెంటు శ్రీ వి వెంకట నారాయణ మొన్న కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను కలుసుకున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థను పటిష్టం చేసే విషయమై వారు తర్చలు జరిపారు. 45 నిమిషాలకుపైగా ఈ సమావేశం జరిగింది.

శ్రీ వెంకట నారాయణ అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకున్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి గురించి ప్రధానికి వివరించినట్లు అయన ఆ తర్వాత చెప్పారు.

కె. సి. కెనాల్ ఆయకట్టు రైతుల ఇబ్బందులు

విచారణకు త్వరలో సంఘం: మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, ఆగస్టు 26 — ఆర్థిక వనరులు అనుమతించిన మేరకు, రాయలసీమలో జరిగినట్టి కెనాల్ స్కీమ్స్ అమలుకు రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని, ప్రభుత్వం ఈ విషయంలో చిత్తశుద్ధితో కృషి చేయబోతుందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి యాదవ్ ఇక్కడ చెప్పారు.

కె. సి. కెనాల్ పరిధి మూలంగా రైతుల నుంచి ప్రభుత్వానికి పెద్దఎత్తున బాకీలు అందాయని అయన చెప్పారు. ఈ కారణం కింద ఆయకట్టు నీటిరక్షణకు సాంకేతికంగానూ, పరిపాలనాపరంగానూ కూడా కొన్ని లోపాలున్నాయని. అందువల్లనే చివరి మూలల రైతులకు నీరు అందడం లేదని మంత్రి అన్నారు.

కె. సి. కెనాల్ కింద జరిగినట్టి పనులు పూర్తయితే అభివృద్ధికి నీటిని, నీటిని అందచేయడమే రాయలసీమ అభివృద్ధి బోర్డు అధ్యక్షులు శ్రీ కె. వి. నరసన్న రాయలసీమ జిల్లా పరిషత్ చైర్మన్లు జిల్లాకు ఒకరు చొప్పున కాపలా వున్నారు. జరిగినట్టి కాలువ చీఫ్ ఇంజనీరు, మామిడిపెండ్యాల ఇంజనీర్లతో నీటి పారుదల విచారణ సంఘాన్ని నియమించవలసినట్లు అయన ప్రకటించారు.

ఇదివ ప్రణాళికలో రాయలసీమ జిల్లాలకు కేటాయించిన బడుగుట్లు అసంపూర్తిగా మిగిలివున్న మధ్యతరహా ప్రాజెక్టులు పూర్తిని చెప్పించాలని అయన అభిప్రాయం వెలిబుచ్చారు.

తుంగభద్రలో రాష్ట్రానికి రావలసిన న్యాయమైన కోటా రాబట్టుకోవడానికి కర్ణాటక ప్రభుత్వంతో కూడా ముఖ్యమంత్రి కూడా మాట్లాడుతున్నారని. ఈ సంప్రతింపులు త్వరలోనే సవరణ కాగలవని అయన ఆశాభావం వెలిబుచ్చారు.

కళ్యాణి రిజర్వాయరునుంచి తిరునతి పట్టణానికి ఈ సంవత్సరం అయిదవ మంచి నీరు సరఫరా కాదలచిన. రిజర్వాయరు పూర్తి నిర్మాణం 1975 మధ్య పూర్తి అయిన తెలియజేశారు కందుకూరు నిధి ఇరిగేషన్ స్కీమ్‌వల్ల 800 కరువు బాగులకి రాగలదని అయన చెప్పారు.

కడప పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జి. రామిరెడ్డి. డి. పి. అధ్యక్షుడు శ్రీ నాగిరెడ్డి మధ్యారెడ్డి, జిల్లా రైతుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె వెంకట్రామిరెడ్డి, కడప జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. నాగిరెడ్డి మంత్రికి కె.సి. కెనాల్, కడితిరగ ప్రాజెక్టుల కింద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరిస్తూ వినతి పత్రాలు సమర్పించారు

ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి తగుతర్య గైకొనగలమని మంత్రి హామీ ఇచ్చారు.

విశాఖపట్నం సిటీబస్ యజమానులనిర్లక్ష్యవైఖరి

—కిలెక్టర్ హెచ్చరిక

విశాఖపట్నం, ఆగస్టు 26—తమకు చేసే పిటిఎస్ యజమానులను కఠినంగా శిక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు శ్రీ కె యస్ రాజారెడ్డి నిన్న ఇక్కడ హెచ్చరించారు.

ఏమ్మెటిరం పెంచు విశాఖపట్నం, రీమిలి పట్నంల మధ్య నడిచే స్పెషల్ సర్వీసు బస్సుల ప్రారంభోత్సవం చేస్తూ. పిటీ బస్సులు సక్రమంగా వేళకు తోలడమే కాక, బస్సులో ప్రయాణికులను కుక్కుతున్నారని కలెక్టర్ విచారించారు. పాత బస్సులు నడపడం, వరిలిగా ప్రమాదాలు జరిగిదాన్ని అయన పరిశీలించారు.

పిటీసర్వీసు మెరుగు రవాణాకి ఎన్నో అవకాశాలు ఇచ్చినప్పటికీ యజమానులు వాటిని వినియోగించుకోవడంలో విఫలురయ్యారని అయన అన్నారు. పిటీబస్సులను జాతీయం చేయాలని తాను చేసిన విజ్ఞప్తి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చురుకుగా పని కలిగిస్తున్నదని కూడా కలెక్టరు ఈ సందర్భంగా చెప్పారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎస్ పీతారామరాజు ప్రసంగిస్తూ. కొత్తగా బస్సులు చేసిన పరిణామం వల్ల పాత్రికులు లాభపడ్డారని ఆరోపించారు.

ఆర్. టి. సి. విశ్వనాథన్ ఈ హోలీడే సర్వీసు ప్రతి ఆదివారం, ఇతర పండుగలలో నడుస్తుంది.

మంత్రి శ్రీ లక్ష్మణదాసుకు మోటారు వర్కర్ల వినతి

ఆంధ్ర మోటార్ రవాణా కార్మికుల సంఘం గౌరవాధ్యక్షుడు శ్రీ పి ఎం అయ్యపు, అధ్యక్షుడు శ్రీ కె. అప్పారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ జి ఎ స్వాములు నిన్న ఇక్కడి కార్మిక మంత్రి శ్రీ లక్ష్మణదాసును కలుసుకొని ప్రాంతీయ రవాణా అధికారి చేసిన కండక్టరు లైసెన్సులు పున్నప్పటికీ స్టాండ్ ఎలాట్‌మెంట్ ఎక్కడ చేయకపోవడం వారికి రిజిస్టర్ చేసుకోవడానికి అవకాశం లేదని ఫిర్యాదు చేశారు. ఇందువల్ల వారికి ఆర్. టి. సి. బస్సులలో ఉద్యోగాలు లభించలేదని వారు మంత్రికి సమర్పించిన వినతి పత్రంలో తెలియజేశారు.

మంత్రి ఈ విషయంలో తగు తర్యగైకొనాలని వారు విజ్ఞప్తిచేశారు

బస్ ఆపరేటర్ల ఆందోళన

విశాఖపట్నం, జిల్లాకేంద్రంలో నిబంధనలు అతిక్రమం చేయాలనుకున్న ఏ. పి. ఎస్ ఆర్. టి సి జనరల్ మేనేజరు ప్రకటనపట్ల ప్రయివేటు బస్ ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విషయమై కనీసం రెండు సంవత్సరాలముందుగా నోటీసు ఇవ్వాలని, కనీసం జూలైలో విజయనగరంలో జరిగిన సమావేశంలో ఆపరేటర్లు కోరారు.

ఈ విషయమై తగుతర్యకై గైకొనండుకు రెండు జిల్లాల బస్ ఆపరేటర్లు సంఘాలకు కన్వీనరుగా శ్రీ ఇ నీలారామయ్య నాయుడును ఎన్నుకున్నారు.

రాష్ట్రంలో సింథటిక్ డిటర్జెంట్ ఫ్యాక్టరీ

సంయుక్త రంగంలో స్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 26— రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతంలో సింథటిక్ డిటర్జెంట్ తయారు చేసే పరిశ్రమ స్థాపనకు లోగా వెలూరు కు చెందిన శ్రీ ఉపాధ్యాయుల రెడ్డితో పారిశ్రామికాభివృద్ధి సంస్థ మొన్న ఒప్పందం కుదుర్చుకున్నది.

సంయుక్త రంగంలో వుండే ఈ పరిశ్రమ డిటర్జెంట్స్ ఇండియా లిమిటెడ్‌గా ఏర్పడుతుంది.

ఫ్యాక్టరీలో పాడైపోయిన గుళికల తూకం, ముక్కల తూకంలోను కలిపి వచ్చే వేల టన్నుల సింథటిక్ డిటర్జెంట్ ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలో ఏర్పడుతున్న తొలి సింథటిక్ డిటర్జెంట్ ప్రాజెక్టుకుడే. స్థానిక అవసరాలకు ఇది సరిపోతుంది.

ఫ్యాక్టరీ నిర్మాణానికి రెండుకోట్లు అవసరమవుతాయని, కెమికల్ ప్లాంటు అత్యుత్తమిగా యంత్ర పామాగి దేశీయంగానే అభివృద్ధి అవుతుంది. ఈ ఫ్యాక్టరీలో 300 మందికి ఉపాధి లభిస్తుంది.

అమృతరాజ్ సోదరుల ఓటమి

పారిస్ ఆరీనా, ఆగస్టు 26— అమృతరాజ్ సోదరులు విజయ్, అనంద్ నిన్న ఇక్కడ జరుగుతున్న ఈస్టర్న్ లాన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో కొత్త తేదాతో రాన్ రామ్‌ఫోర్డ్, మిచెల్ గాట్‌ఫ్రీడ్‌ల చేతిలో ఓడిపోయారు. రామిరెడ్, గాట్‌ఫ్రీడ్ 7.6 6-7, 7.6 స్కోరుతో గెలిచారు

సింగిల్స్ టోర్నీలో, వింబుల్డన్ చాంపియన్ జిమ్‌కానర్స్ విషాదకరంగా అవ్వడం అయ్యింది. ఆలెక్స్ మాట్రిటెలికి వాకోవర్ ఇచ్చారు.

ఇజ్రాయెల్ గెలుపు

హెల్సింకి, ఆగస్టు 26 — యూరపియన్ కాన్ టేపు ఎలో కెస్సిని పోటీలో లక్ష్యం ఇచ్చి ఇజ్రాయెల్ 3-0 తేడాతో గెలుపొందింది.

జర్నలిస్టుల భారత సమాఖ్య అధ్యక్షుడుగా తిరిగి శ్రీ కోట్నె ఎన్నిక

న్యూఢిల్లీ, ఆగస్టు 26— వర్కింగ్ జర్నలిస్టుల భారత సమాఖ్య అధ్యక్షుడుగా శ్రీ ఎస్. ఎన్. కోట్నె 1974-75 వ సంవత్సరానికి తిరిగి ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని సెంట్రల్ రిజర్వింగ్ అధికారి శ్రీ కె. ఎల్. కపూర్ ప్రకటించారు.

ఒంగోలులో కోర్టు భవనాలు త్వరలో నిర్మాణం: ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, ఆగస్టు 26— సాక్షర కలాపీఠం కోర్టు ఆవరణలో ఒంగోలు బార్ అసోసియేషన్ వారు అభినవ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వం జుడీషియల్ శాఖ క్రింద యేటా ఇచ్చిపెట్టబోదని అన్నారు. రాగల ఐదు సంవత్సరాలలో 4 కోట్ల రూపాయలకుపైగా ఇచ్చిపెట్టుటకు తలచినట్లు, సంవత్సరానికి ఎది లక్షల చొప్పున నిధులను కేటాయించి కోర్టు భవనాలు, న్యాయాధికారులకు నివాస గృహాలను నిర్మించుటకు కృషి చేస్తానని అయన అన్నారు.

ఒంగోలులో కోర్టు భవనాల నిర్మాణానికి వచ్చిన నిధులను త్వరలో మంజూరు చేసి, వాటికి శంకుస్థాపన జరిగేట్టు చూస్తానని ముఖ్యమంత్రి తెలిపారు

న్యాయాధికారులు ఒత్తిడులకు తలవొగ్గకుండా న్యాయం కల్పించాలని, న్యాయవాదులు, సామాన్య మానవుని తప్పనిసరి గ్రహించి వృత్తిపరంగా వర్తించవలసిన అన్నారు. ప్రాంతీయ భేదాలు లేక రాష్ట్ర సమగ్రతత్వం కొనసాగించవలసిన అయన కోరారు.

సభకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ పుల్లారెడ్డి వెంకటస్వామి అధ్యక్షత వహించారు. కొంత వ్యయపరిధి శ్రీ ఎ. రామసుబ్బయ్య ప్రసంగం చేశారు.

న్యాయవాది శ్రీ అయిని పార్థసారథి మాట్లాడుతూ ఒంగోలులో నూతన కోర్టు భవనాలు నిర్మించాలని. జాతీయ కళాశాల గ్రంథాలయ మొదటి కొనలేనని కోరుతూ ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. సభకు కార్యదర్శి శ్రీ పీ. రంగారెడ్డి. జిల్లా జడ్జి శ్రీ ఎస్. నరసింహం, అడిషనల్ జడ్జి శ్రీ రామకృష్ణారావు, జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. నారాయణ తదితరులు హాజరయారు.

పొగరు రైతుల సమావేశం

స్థానిక పొగాకు రైతుల సంఘ సమావేశం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వీరమాత వేణి వెంకటనారాయణ అధ్యక్షతన జరిగినది. సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మాట్లాడుతూ నాగార్జునసాగర్ గేటులో 80 లక్షల రూపాయలతో నిర్మాణం కావలసి వుండగా 200 కోట్ల రూపాయల ఖర్చు అయినప్పటికీ పూర్తి కాలేదని. ఓడలు కూడా మునిగిపోయాయని అందుచే ప

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్

కాష్ట్రములోని ప్రభుత్వ పాలిటెక్నికల్‌లలో ప్రవేశము

నోటిఫికేషన్

I 1974-75వ సంవత్సరములో రాష్ట్రములోని ప్రభుత్వ పాలిటెక్నికల్‌లలోను మరియు గవర్నమెంటు ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్ కొత్తగూడెం నందు దిగువ తెలియపరచబడిన డిప్లొమా కోర్సులయొక్క మొదటి సంవత్సరములో ప్రవేశమునకు అర్హతగల అభ్యర్థుల నుండి నిర్ణీతపారములో దరఖాస్తులు కోరబడుచున్నవి.

II వివిధ ఇన్‌స్టిట్యూషన్స్‌లో వున్న కోర్సులు

క్ర నెం.	కోర్సుయొక్క పేరు	కాలపరిమితి	కోర్సులు ఆఫర్ చేయబడిన ఇన్‌స్టిట్యూషన్
1	2	3	4
1	సివిల్ ఇంజనీరింగ్	3 సం॥లు	శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయవాడ, నెల్లూరు, గూడూరు, ప్రొద్దుటూరు, ఆత్మకూరు, తాడేపల్లిగూడెం, హైదరాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు; ఆంధ్ర పాలిటెక్నిక్ కాకినాడ, యూనివర్సిటీ గవర్నమెంటు పాలిటెక్నిక్, గుంటూరు, యు.వి. గవర్నమెంటు పాలిటెక్నిక్, తిరుపతి, ఇ.ఎస్.వి. గవర్నమెంట్ పాలిటెక్నిక్, నందా అ.కె.డి ఆర్. గవర్నమెంటు పాలిటెక్నిక్, వనపర్తి.
2	ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్	-డిటో-	-డిటో-
3	మెకానికల్ ఇంజనీరింగ్	-డిటో-	-డిటో-
4.	ఆటో మొబైల్ ఇంజనీరింగ్	-డిటో-	ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ, హైదరాబాద్ మరియు అనంతపురంలోని గవర్నమెంటు పాలిటెక్నిక్‌లో.
5.	సిరమిక్స్-గ్లాస్ మరియు సిమెంట్.	-డిటో-	గవర్నమెంటు పాలిటెక్నిక్, గూడూరు
6.	సిరమిక్స్ - పాటరీ మరియు రిఫ్రాక్టరీస్	-డిటో-	-డిటో-
7	కెమికల్ ఇంజనీరింగ్	3½ సంవత్సరాలు	గవర్నమెంటు పాలిటెక్నిక్, విశాఖపట్టణం
8	కమర్షియల్ ప్రాక్టీస్	2 సంవత్సరాలు	కె. డి. ఆర్. గవర్నమెంటు పాలిటెక్నిక్, వనపర్తి
9.	ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ ఇంజనీరింగ్	3 సంవత్సరాలు	ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ మరియు గవర్నమెంటు పాలిటెక్నిక్ హైదరాబాద్
10	మెటలర్జీ	-డిటో-	గవర్నమెంటు పాలిటెక్నిక్, విజయవాడ
11	మైనింగ్ ఇంజనీరింగ్	3 సంవత్సరాలు	గవర్నమెంటు పాలిటెక్నిక్, గూడూరు మరియు గవర్నమెంటు మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, కొత్తగూడెం
12.	పార్మసీ	2 సంవత్సరాలు	యు.వి. గవర్నమెంటు పాలిటెక్నిక్, తిరుపతి, హైదరాబాద్ మరియు విశాఖపట్టణంలోని గవర్నమెంటు పాలిటెక్నిక్‌లు
13	మెకానికల్ ఇంజనీరింగ్‌లో పాండిచ్చేరి కోర్సు	4 సంవత్సరాలు	గవర్నమెంటు పాలిటెక్నిక్, విశాఖపట్టణం
14.	టెక్స్‌టైల్స్ టెక్నాలజీ	3 సంవత్సరాలు	యం.వి.టి.యస్. గవర్నమెంటు పాలిటెక్నిక్, గుంటూరు

III ఎ ప్రవేశము కొరకు విద్యార్హతలు:

1 ఎ) సిరమిక్స్ కమర్షియల్ ప్రాక్టీసు మరియు ఫార్మసీ తప్ప మిగిలిన కోర్సులలో పేర్కొన్న టెక్నికల్ సబ్జెక్టులు లేదా కెమిస్ట్రీ ఆప్షనల్ సబ్జెక్టుగా కలిగి మెట్రిక్యులేషన్ లేదా ఎస్.ఎస్.ఎల్.సి. లేదా హైస్కూల్ ఎస్.ఎస్.సి. లేదా ఎస్.ఎస్.సి. పరీక్ష ప్యాస్ అయినవారు లేదా జనరల్ సైన్సుతో కంబైన్డ్ టెక్నికల్ సబ్జెక్టులు సిరమిక్స్ సైన్సులతో ప్యాస్; లేదా హైస్.ఎస్.సి. (టెక్నికల్) పరీక్ష పాస్ లేదా ఇంటర్మీడియట్ పరీక్షలో సైన్సు గ్రూపుతో హయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ (XII క్లాసు) ప్యాస్; లేదా కంబైన్డ్ టెక్నికల్ మరియు జనరల్ సబ్జెక్టులతో ఓరియంటల్ సెకండరీ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ పరీక్ష ప్యాస్; లేదా జూనియర్ టెక్నికల్ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ పరీక్షలో ప్యాస్; లేదా పై వాటికి సమానముగా గుర్తించబడిన విద్యార్హత ఒక పరీక్ష ప్యాస్.

బి) సిరమిక్స్‌లో కోర్సు: మెట్రిక్యులేషన్/ఎస్.ఎస్.ఎల్.సి/హైస్కూల్ సెకండరీ (XII క్లాసు) ఎస్.ఎస్.సి. (X క్లాసు)/జె.టి.ఎస్.సి పరీక్ష ప్యాసు లేదా పైన్సు ఒక సబ్జెక్టుగా యూనివర్సిటి కోర్సులు చదువుకు లేదా పరిశ్రమ సర్టిఫికెట్ అర్హతతో పై వాటికి సమానమైన పరీక్ష పాసై వుండాలి.

(సి) కమర్షియల్ ప్రాక్టీస్ కోర్సు: మెట్రిక్యులేషన్/ఎస్.ఎస్.ఎల్.సి/హైస్.ఎస్.సి/హయ్యర్ సెకండరి (XII క్లాసు)/ఎస్.ఎస్.సి. (X క్లాసు)/జె.టి.ఎస్.సి పరీక్ష ప్యాస్ లేదా యూనివర్సిటీ కోర్సులు చదువుకు లేదా పరిశ్రమ సర్టిఫికెట్ అర్హతతో పై వాటికి సమానమైన పరీక్ష ప్యాస్.

(డి) ఫార్మసీ కోర్సు: మెట్రిక్యులేషన్/ఎస్.ఎస్.ఎల్.సి/హైస్.ఎస్.సి/హయ్యర్ సెకండరి (XII క్లాసు)/ఎస్.ఎస్.సి. (X క్లాసు)/జె.టి.ఎస్.సి పరీక్ష ప్యాస్ లేదా యూనివర్సిటీ కోర్సులు చదువుకు లేదా పరిశ్రమ సర్టిఫికెట్ అర్హతతో పై వాటికి సమానమైన పరీక్ష ప్యాస్.

2. నాన్-లాంగ్వేజ్ సబ్జెక్టులలో మొత్తం మార్కులలో 45% కు తక్కువ కాకుండా మార్కులు పొందిన ఒక్క ఎటెంప్టులో కాలిఫయింగ్ పరీక్ష పాసైన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు దాఖలు చేయుటకు అర్హులు. అయితే సిరమిక్ కోర్సులలో మినహా లెక్కలు మరియు ఫిజికల్ సైన్సులతో-వాటికి 45% తక్కువ కాకుండా మార్కులు సంపాదించివుండి కంపార్టుమెంటల్ కాకుండా సి.యు.సి లేదా ఇంటర్ మీడియట్ పరీక్ష పాస్ అయినవారు కూడా అర్హులు.

3. నిబంధనలలో తెలియపర్చబడినట్లు కనీసం 45% మార్కులు-షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులకు 35% వరకు లగ్గింపబడును.

4. గవర్నమెంటు పాలిటెక్నిక్, విశాఖపట్టణంలో మెకానికల్ ఇంజనీరింగ్‌లో పాండిచ్చేరి కోర్సుకు ప్రవేశమును పొందగోరు అభ్యర్థులు పైన పేర్కొన్న పాలిటెక్నికల్ వారికి తెలియపర్చబడిన తేదీన తమ స్వంతఖర్చుతో ఇంటర్వ్యూకు హాజరు కావలయును.

బి) వయో అర్హతలు:

ప్రవేశమునకు వయో పరిమితులు లేవు.

V రిజర్వేషన్స్:

(ఎ) స్థానిక అభ్యర్థులు.

1 ఇన్‌స్టిట్యూషన్‌లో ప్రతి కోర్సులోనూ "లభించు సీటులో" 80 శాతము ఆ ఇన్‌స్టిట్యూట్ నెలకొని వున్న స్థానిక ప్రాంతమునకు చెందిన స్థానిక అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి.

రాష్ట్రంలోని గవర్నమెంటు పాలిటెక్నికల్‌లలో ప్రవేశమునకుగాను-ఆ ప్రాంతంలో నెలకొని వున్న పాలిటెక్నికల్‌కు దిగువ తెలియపర్చబడినవి స్థానిక ప్రాంతాలుగా పరిగణ చేయబడును.

(i) శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు మరియు ప్రకాశం జిల్లాలు లభించు స్థానిక ప్రాంతంగా పరిగణించబడును.

ii) అదిలాబాద్, హైదరాబాద్ (అంబర్‌పేటలో కలుపుకొని) కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, మరియు వరంగల్ జిల్లాలు కలసి స్థానిక ప్రాంతంగా పరిగణించబడును.

iii) అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు మరియు నెల్లూరు జిల్లాలు కలసి ఒక ప్రాంతంగా పరిగణించబడును.

వీలైనంత త్వరలో విదేశీ పెట్రోల్ కంపెనీల స్వాధీనం

ప్రభుత్వసంకల్పంపై రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 26— దేశంలో విదేశీ ఆయిల్ కంపెనీలు యాజమాన్యాన్ని పాధ్యమైనంత త్వరలో స్వాధీనపరచుకొనగలమని కేంద్ర పెట్రోలియం, కెమికల్స్ శాఖ మంత్రి శ్రీ డి.కె. బరువా నేడు రాజ్యసభలో తెలిపారు.

శ్రీ వినోద్ మోహన్, ఇతరులు అడిగిన ప్రశ్నకు అయన సమాధానం చెబుతూ ఈ కంపెనీల దోపిడీని అంతమొందించడానికి ఈ కంపెనీలను పూర్తిగా లేదా పాక్షికంగా జాతీయం చేయాలని అన్నారు. కాల్టెక్స్ కంపెనీ క్రూడ్ ఆయిల్ వస్తుయితి సమాచారం చేస్తున్నదా? అన్నదు వస్తుంది వస్తోందా అని అడిగారు.

ఈ కంపెనీలు క్రూడ్ ఆయిల్‌కి అధిక ధరను వసూలు చేస్తున్నాయనే విషయం మంత్రి ప్రస్తావించి, "మనలను దోచుకొంటున్న మాట వాస్తవం" అన్నారు.

అరేబియా మరియు తక్కిన దేశాల క్రూడ్ ఆయిల్ దిగుమతిపై ప్రభుత్వం కాల్‌టెక్స్‌తో సంప్రతింపులు జరుపుతున్న దశలోనే 1974 ఫిబ్రవరి ఎనిమిదవ తేదినుండి సౌదీ అరేబియా మానివేసింది. ఎస్సో కంపెనీ కంపెనీ హెచ్చు ధరకు కాల్‌టెక్స్ కంపెనీ క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకొన్నదని మంత్రి అన్నారు.

అయితే ధర నిర్ణయం తరువాత వరి వ్యక్తీకరించుదామని "అవగాహనపై కాల్‌టెక్స్ కంపెనీ క్రూడ్ ఆయిల్ దిగుమతికి అంగీకరించడం జరిగింది అన్నారు.

ఈ వ్యవహారానికి సంబంధించిన తరిగ్రమ మంత్రి వివరిస్తూ, కడచిన ఫిబ్రవరి వరకు ఈ కంపెనీ వారికి 9.12 డాలర్ల రేటుకే ఇరానియన్ క్రూడ్‌ను దిగుమతి చేసుకొంటూ వుండేవని అన్నారు. ఇరాన్ ఎంచి క్రూడ్ ఆయిల్ సప్లయి సాధ్యపడదని ఆ దేశం తెలిపిన తరువాత అరేబియా మంచి క్రూడ్ ఆయిల్ దిగుమతికి ఈ కంపెనీకి అవకాశ ఇవ్వడం జరిగింది.

బారెల్ 8.75 డాలర్లవంటున అరేబియన్ క్రూడ్ ఆయిల్ దిగుమతికి అంగీకరించడం జరిగింది. అది తరువాత క్రూడ్ ఆయిల్‌కి 8.32 డాలర్లను ఎస్సో కంపెనీ వసూలు చేస్తున్నది.

ఎస్సో కంపెనీ హెచ్చు ధర చేస్తే అడిగినప్పుడు ప్రభుత్వం కాల్‌టెక్స్ కంపెనీకి ప్రశ్నించింది.

తమకు సంబంధించిన అన్ని అనుబంధ కంపెనీలకు ఇదే ధరకు సప్లయి చేస్తున్నట్లు కాల్‌టెక్స్ తెలిపింది. క్రూడ్ ఆయిల్ సప్లయి ఎరిస్థితి అస్థిరంగా వుండడంవలన ధరను నిర్ణయించడం కష్టమని మంత్రి అన్నారు. ఈ కంపెనీలు సోదరులకు ఆయిల్ కొనుగోలు చేయాలని, ప్రభుత్వం పెట్రోల్ ఉత్పత్తిచేసే ప్రదేశాలలోపలుంచి కొనుగోలు చేసినదానికంటే ఈధర ఉక్కువని మంత్రి అన్నారు. ఇరాక్, ఇరాన్‌లలో ప్రభుత్వ స్థాయిలో కొనుగోలు జరిగితే, ఆ దేశాలు మనకు రాయలసీమ సౌమ్యు ఈ ధరవాత చల్లించడానికి అంగీకరిస్తున్నాయని మంత్రి అన్నారు.

"సిక్కిన్‌పై కోర్టు విచారణ అనవసరం"

రాక్ ఫెల్లర్ ప్రకటన

వీయార్‌హ్వార్, (మయామా) ఆగస్టు 26- బాహుపరేగ ఉపన్యాసంలో నిక్సన్ ఇప్పటికే తగినంత నష్టపోయారు. అందువల్ల ఆయనపై కోర్టులో విచారణ జరపవలసిన అవసరం లేదని వైస్-ప్రెసిడెంటుగా నియమితులైన నెల్సన్ రాక్‌ఫెల్లర్ మొన్న ఒకపత్రికా గోష్ఠిలో చెప్పారు.

నిక్సన్‌పై ఇంకా ఎట్టి తర్క గైకొనవలసిన అవసరం లేదని రిపబ్లికన్ నాయకుడు హ్యూ స్కాట్ చేసిన వాదనతో తాను ఏకీభవించగల నని ఆయన చెప్పారు.

జెరాల్డ్‌ఫోర్డ్‌కు కోసిగిన్ ప్రశంస

జనవరి, ఆగస్టు 26— అమెరికాలో వైస్‌ప్రెసిడెంటు జెరాల్డ్‌ఫోర్డ్ ప్రధాన్యాన్ని సోవియట్ ప్రధాని కోసిగిన్ ప్రశంసించారు.

వైస్ ప్రెసిడెంటు రాక్‌ఫెలర్ సాధారణంగా అమెరికా ప్రెసిడెంటు చేరవలసిన పాత్రకంటె గొప్పపాత్ర నిర్వహించగల రన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ప్రెసిడెంటు నలహామంత్రి చైర్మన్ రిచర్డ్ పీరీనన్‌తో మాట్లాడుతూ ప్రధాని కోసిగిన్ ఈ అభిప్రాయం వ్యక్తంచేశారు.

వినోదవీధి

విజయవాడ ఆగస్టు 26—	
మిరపకాయలు క్వింటాలు	168.00
పసుపు	180.00
కందులు	2.0.00
ధనియాలు	335.50
శనగలు	250.00
" గుంటూరులో	245.00
కొబ్బరినూనె డబ్బా	107.00
వేరుశనగ నూనె	030.00
వేరుశనగ నత్తు (క్వింటాలు)	805.00
నువ్వులనూనె (పదికిలోలు)	92.03
పెండి	
పసి గ్రాములు	12.00
బొంబాయి రెడి	1.110.00
కంకణాల రెడి	1.080.00
మద్రాసులో కిలో	1.130.00
" ఎడ్ గ్రాములు	11.40
ప్రత్తి	
పామర్రులో ఎం. పి. యు. 5	325.00
సుంకి	425.00
అడోలో "హెచ్.4"	536.20
"లక్ష్మి"	398.70
" ముంగారి	412.20
అనంతపురంలో తెల్లని	140.00
మిర్చి	
గుంటూరులో జి. 1	640.00
జి. 2	620.00
పచ్చిమిర్చి లావు	200.00
" సన్నం	180.00
చింతపండు	
హిందూపురంలో ఒకటవరకం	500.00
రెండవరకం	350.00
మూడవరకం	450.00
బెల్లం	
అనకాపల్లిలో ఒకటవరకం	210.00
రెండవ రకం	199.00
మూడవ రకం	186.00
తుని లో ఒకటవ రకం	145.00
" రెండవరకం	130.00
" మూడవ రకం	110.00
" విజయనగరంలో	855.00
" అమలాపురంలో	860.00
" మద్రాసులో	685.00
బంగారం	
మూసా తులం	505.00
పావరిన్	425.00
" బ్రయిస్	616.00
" పావరిన్	425.00
మద్రాసులో పావరిన్	420.00
ధాన్యం	
వెండి	142.00
అక్కచెప్పు	117.33
కొబ్బరి కాయలు	
పచ్చికాయలు పెద్దవి	800.00
సంధుకాయలు	800.00
కొత్తకాయలు	700.00
పొగాకు	
ఉత్తరాది	650.00
బియ్యం	
వెంబడ్లు	220.00
అక్కచెప్పు	186.00
జొన్నలు	
తెల్లని	165.00
మొక్కజొన్న	168.00
పప్పులు	
కందిపప్పు	320.00 330.00
కనగపప్పు	296.00
పెసరపప్పు	235.00 245.00
మినపప్పు	240.00
బాయిమినప పప్పు	244.00
మైదా (80 కిలోలు)	208.00
రవ్వ "	280.00 285.00
కుంకుళ్ళు	
ఒకటవరకం (క్వింటాలు)	280.00
చక్కెర	
మద్రాసులో	458.00

శ్రీ కాశీవాణి

బుధవారం, ఆగస్టు 28

విజయవాడ

ఉ॥ 11.45 చిత్రతరంగిణి. 12.05 నవ్వుతూ పలకరించారు. 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 సినీ సంబంధి. 1.20 చిత్రతరంగిణి. 1.31 మహిళా సమాజం: శ్రీ కార్యక్రమ. 2.10 కల్పలత. సా॥ 5.30 నవ్వుతూ పెంకటరావు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.20 చిత్రతరంగిణి. 6.25 సుఖ సంతోషం. 7.00 రసమాధురి.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7.30 సంగీత సుధ. 7.45 లలిత సంగీతం. 8.20 ఎస్. పి. సత్యనారాయణ. మ॥ 12.05 ఎస్. పి. సత్యనారాయణ. 12.40 కార్మికుల కార్యక్రమం. 1.10 చిత్ర సీమ. 1.25 పాడి-పంట. 1.30 మహిళా సమాజం: శ్రీ కార్యక్రమం. సా॥ 6.30 దాంపిపోగ. 6.55 మాటా మంతి. 7.15 లలా పాకిని. 8.00 ఎస్. పి. సత్యనారాయణ 8.30 మీరు కోరిన పాటలు. 9.15 జానపద గేయాలు. 9.30 వి. నవ్వతూ వీణ.

హైదరాబాద్—బి

ఉ॥ 7.05 హిందూస్థానీ సంగీతం: ఎ. విద్యా కుమారి; సితార్. 7.30 ఫిల్మ్ గానా. 8.10 కర్ణాటక సంగీతం. 8.25 చిత్రసీమ 9.00 ఫిల్మ్ గానా.

మద్రాసు—ఎ

6.35 సంగీతామృతం. 7.45 చిత్ర గానం 8.00 ఎ సుందరేశన్. 9.15 చిత్ర గానం మ॥ 12.02 ఎల్. విద్యానాథన్: వయోలిన్. 1.30 బారతి గోవిందరాజన్ 2.30 భారతి గోవిందరాజన్. సా॥ 5.10 కె. రాజలక్ష్మి: వీణ. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 చిత్రగానం. 7.00 చిత్ర గానం. 8.00 ఆంగ్లంలో వార్తలు (అట లపై). 8.30 కె. రాజలక్ష్మి: వీణ. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.45 వీడియో సా॥ 11.00 ప్రతి శనివారాలు ఆంగ్ల





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రెయినింగ్, ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్

సెప్టెంబరు 1974 సెషన్‌కు డిస్ట్రిక్ట్ లెవెల్ ట్రెయినింగ్ సెంటర్లలో ప్రవేశము

1. దిగువ తెలియపర్చబడిన సెంటర్లు, వాటికి ఎదురుగా పేర్కొన్న వివిధ ట్రేడ్‌లలో ప్రవేశము మరియు ట్రెయినింగ్ కొరకు చందించిన గ్రామీణ ప్రాంతములకు చెందిన ముఖ్యంగా పెంటర్లు నెలకొనివున్న గ్రామీణ ప్రాంతములలోని గ్రామవ్యక్తి వివిధ కుటుంబములనుండి వచ్చిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. వడ్రంగం. 2 తమ్మరం. 3 తర్మ వస్తువులు. 4 పేయింగ్ & పింటింగ్. 5 టర్నర్ మరియు కొయ్యబొమ్మలు. 6. పేముతో & వెదురు. 7. చేతితయారి కాగితం & ఐటమ్ బైండింగ్ 8 కుట్టుపని మరియు అదనము 9. వ్యవసాయపు మెకానిక్. 10. సెంట్రిఫ్ గ్లాస్ & టియోన్ పైప్స్ అసెంబ్లీ. 11. పైపు ఫిటింగ్ & షీట్ మెటల్ (ఇంగ్లీషు).

సెంటరు పేరు	ఉన్న ట్రేడ్‌లు
1 ముషీరాబాద్, హైదరాబాద్	4 5 6 7. 8 మరియు 11
2 శ్రీకాకుళం	1 2
3. ఏలూరు	1 2 8 మరియు 11
4 గుంటూరు	1 2 మరియు 8
5 గూడూరు	1 9 మరియు 10
6. కర్నూలు	1 2. 3 మరియు 11
7. కడప	1 మరియు 9

అన్ని కోర్సులకు కాల పరిమితి 11 నెలలు అయివున్నది.

2. వయస్సు:

అన్ని కోర్సులకు అభ్యర్థుల 1-8-1974 తేదినాటికి 18 మరియు 25 మధ్య వయస్సు కలిగివుండాలి.

3. అర్హతలు:

పథకపు నెం. 9 10. మరియు 11 మినహా అన్ని కోర్సులలోనికి ప్రవేశము కొరకు అభ్యర్థులు ఇంగ్లీషు, తెలుగు, ఉర్దు లేదా హిందీ భాషలలో ఏ భాషలోనైనా తడబడకుండా, వ్రాయగలం, చదివి వుండాలి కనీస సాంద్రత లేక దాటికి సమానమైనది, పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

2. ఆయా ట్రేడ్‌లలో అభ్యర్థులు కొంత ప్రత్యక్షానుభవం ముఖ్యంగా 3 సంవత్సరాలు కలిగి వుండాలి.

3. పథకపు నెం. 9 ట్రేడునకు అభ్యర్థులు కనీసం కనీస స్టాండర్డ్ అనగా మెట్రిక్యులేషన్ రెండు సార్లు తక్కువ పాసై వుండాలి.

4. పథకపు నెం. 10 ట్రేడునకు అభ్యర్థులు మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్ష లేదా కొత్త పద్ధతి క్రింద X క్లాసు పాస్ వుండాలి.

5. పథకపు నెం. 11 ట్రేడునకు అభ్యర్థులు ఇంగ్లీషులో కనీసం 40% మార్కులు పొంది మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్ష లేదా కొత్త పద్ధతి క్రింద X క్లాసు పాస్ అయిన వారు మాత్రమే అర్హులు.

4. రిజర్వేషన్లు:

ప్రతి డిస్ట్రిక్ట్ లెవెల్ ట్రెయినింగ్ సెంటర్లలోనూ ప్రతి కోర్సులోను 85 సీటు ప్రవేశము కొరకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (రెగ్యులేషన్ ఆఫ్ అడ్మిషన్స్) అక్టు 1974 లో పొందుపరచినట్లు డిస్ట్రిక్ట్ లెవెల్ ట్రెయినింగ్ సెంటర్లు నెలకొనివున్న ప్రాంతములోని స్థానిక అభ్యర్థులకు రిజర్వు చేయబడును.

షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు, స్త్రీలు మరియు కరిక్ష అంగవైకల్యము గలిగిన అభ్యర్థులకు సీటు రిజర్వేషన్ నిబంధనల మేరకు జరుగును.

ఆయా డిస్ట్రిక్ట్ లెవెల్ ట్రెయినింగ్ సెంటర్లయొక్క అసిస్టెంట్ డైరెక్టరు (ట్రెయినింగ్) మండి వ్యయంగానాని లేక వ్యక్తి దిగువమాకలిగి సాంపు అంటేలిపిన పథకపు నంబరుగాని దరఖాస్తు ఫారములు పొందవచ్చును.

వ నిబంధనలు పరిపూర్ణయొక్క అప్లికేషన్ కాపీలతోపాటు పూర్తి చేసిన దరఖాస్తులు డిస్ట్రిక్ట్ లెవెల్ ట్రెయినింగ్ సెంటరు నెలకొనివున్న జిల్లాయొక్క జిల్లా డెవలప్‌మెంటు ఆఫీసరుగారికాగాని లేదా నేరుగా సంబంధించిన అసిస్టెంట్ డైరెక్టరు (ట్రెయినింగ్) గారికిగాని 18-9-1974 తేదీకి పూర్వం అందు టు ఎంపాలి.

పత్రములు పూర్తి చేయని దరఖాస్తుఫారములు లేదా గడువు తేది తర్వాత చేరు దరఖాస్తు ఫారములు తిరస్కరించబడును, మరియు ఈ సంబంధంగా ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

(సం) వి. యస్. వి. చలపతి,
కాయిటల్ డైరెక్టర్ (ట్రెయినింగ్)
డిపార్టుమెంటు ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ & ట్రెయినింగ్,
హైదరాబాద్.

ఆగస్టు 30 విడుదల!



తప్పక చూడండి!



జూపూడి గ్రామ పంచాయతి

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా-బాపట్ల తాలూకా-జూపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో వివిధ దిగువ పనులు చేయుటకు ది. 7-9-1974 వ తేదీ శనివారము ఉదయము 10.00 గంటలకు ఈ దిగువ వివరములు చేసిన వారిచే సీలుచేయబడిన టెండరు దీనికొరకు అదే తేదీ ఉదయము 11.00 గంటలకు హాజరయిన టెండరుదారుల సమక్షమున తెరవబడిన టెండర్లు తెరవబడును. ఇంకా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

క్ర. నెం.	పని పేరు	ఎస్టిమేటు విలువ	డిపాజిట్ వసూలు చేసిన డిపాజిట్
		రు.	రు.
1.	దొడ్డు ఏడుకొండలుగారి ఇంటివద్దనుండి జోగు ప్రేమానందంగారి ఇంటివరకుగల రోడ్డునకు రీ మెటలింగ్ చేయించుట.	1600.00	80.00
2.	రామదాసుగారి ఇంటివద్దనుండి మంచిచీళ్ళ బావి వరకుగల రోడ్డునకు రీ మెటలింగ్ చేయించుట.	4700.00	235.00
3	తుర్కాల బ్రహ్మయ్యగారి ఇంటివద్దనుండి జిల్లా రోడ్డు రోడ్డు వరకుగల రోడ్డునకు రీ మెటలింగ్ చేయించుట	2000.00	100.00
4	మెటవారి రోడ్డునకు రీ మెటలింగ్ చేయించుట.	3700.00	185.00
5.	కపాయిగుంటల రోడ్డునకు రీ మెటలింగ్ చేయించుట.	4000.00	200.00

సర్పంచ్,
గ్రామ పంచాయతి, జూపూడి.
బాపట్లు మండి.
(వయా) పత్రికల కాడివారు. గుంటూరు జిల్లా.

వీరసుమంగళి

పిల్లల అభిరుచులను పెద్దలు అర్థంచేసుకోవడంలేదా... పెద్దల ఆశయాలు పిల్లలు అర్థం చేసుకోవడం లేదా...

తప్పక చూడండి!

తమిళ చూడండి!

తెలుగు చూడండి!

తప్పక చూడండి!

3. ఏ కోర్సునైనా అభ్యసనం చేసేందుకు అడ్మిషన్‌కోరు అభ్యర్థి ఒక స్థానిక ప్రాంతానికి చెందిన పౌరుడై వుండాలి.

(ఎ) అతను ఆ స్థానిక ప్రాంతంలోని ఏ విద్యాసంస్థలోనూ గాని, విద్యాసంస్థలలోగాని వరుసగా నాలుగువిద్యాసంవత్సరాలకు తగ్గకుండా చదివివుంటే వాటి అభ్యాస విద్యాసంవత్సరం ముగింపులో జరిగే పరీక్షకు హాజరుకావడంగాని లేదా దానితో సమానమైన క్వాలిఫైయింగ్ పరీక్షకు మొదట హాజరుకావడం జరిగాయి లేదా

(బి) అభ్యర్థి ఆ నాలుగు విద్యా సంవత్సరాలలో పూర్తిగాగాని లేక ఏ కొంత వరకైనా చదివి ఆ సంవత్సరం ముగింపులో జరిగే క్వాలిఫైయింగ్ పరీక్షకు మొదట హాజరు వుండాలి. అతను ఏ విద్యా సంవత్సరం చదివి వుండకపోయినా అతను నాలుగు సంవత్సరాలకు తగ్గకుండా నివసించిన స్థానిక ప్రాంతంలో ఆ నాలుగేళ్ళు పూర్తిఅయిన తరువాత తేదీలో జరిగే రిలేటెడ్ క్వాలిఫయింగ్ పరీక్షకు హాజరు కావడం కాని లేదా మొదటి సంవత్సరం అయితే జరిగే పరీక్షకుగాని హాజరై వుండాలి.

4. ఒక స్థానిక ప్రాంతానికి చెందిన ఒక స్థానిక అభ్యర్థి రిజర్వు చేయబడిన సీటును పూర్తి చేయడానికి అందుబాటులో లేకపోయినా ఆ స్థానిక ప్రాంతానికి సంబంధించిన ఒక స్థానిక అభ్యర్థికోసం కేటాయించబడిన సీటును రిజర్వు చేయబడని సీటుగా పరిగణించి దాన్ని పూర్తిచేయడం జరుగుతుంది.

5. ఫార్మసీలో రిజర్వేషన్లు:

విశాఖపట్టణం, హైదరాబాద్ మరియు తిరుపతిలోని గవర్నమెంటు పాలిటెక్నికల్‌లో ఫార్మసీలో లభించు సీటు 25% పూర్తయితుండిన కనీస అర్హత కలిగివుండి ప్రభుత్వ సర్వీసులోవున్న కాంపౌండరు రిజర్వు చేయబడినవి అయితే ప్రవేశమునకు పిర్యాదులు చదివిన కనీస మార్కుల కొలమాను వివరాలలో వారివద్ద పరిశీలించబడును.

6. బల